# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -53 బుధవారం - 22-11-2023 పేజీలు -4. వెల రూ.2/-




## షారూక్ ఖాన్ ఫ్యాన్స్‌కే పండుగే

8లో



## జగదీశ్‌రెడ్డిని గెలిపిస్తే సూర్యాపేటకు డ్రై పోర్టు

- కాంగ్రెస్? పాలనలో మూసీ ప్రాజెక్టును నాశనం చేశారు
- ఏళ్ల తరబడి మురికి నీళ్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్? ది
- బీఆర్?ఎస్? ప్రభుత్వంలో పెన్ ?పహాడ్? కాలువలో ఏడాదంతా నీళ్లు
- సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

### తొమ్మిదేళ్ల పాలనలో

# వేలకోట్ల అప్పులు

- న్ని కేసీఆర్ భ్రష్టు పట్టించారు
- బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చారు
- రాష్ట్రం విభజన సమయంలో ధనిక రాష్ట్రంగా తెలంగాణ
- తెలంగాణకు రావాల్సిన డబ్బును కేంద్రం ఎప్పుడూ ఆపలేదు
- మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో నిర్మలా సీతారామాన్

మిగతా 2వ పేజీ



హైదరాబాద్,నవంబర్21 జనవాహిని కేసీఆర్ బంగారు తెలంగాణ అని చెబుతూ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామాన్ ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె మంగళవారం తెలంగాణలో పర్యటించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆమె అక్కడ ఏర్పాటు చేసిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ లోటు బడ్జెట్‌కు తీసుకువచ్చిందన్నారు. 2014లో రాష్ట్రం విభజన సమయంలో తెలంగాణలో ధనిక రాష్ట్రమని, తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని వేలకోట్ల అప్పుల పాలు చేశాడని తెలిపారు. రాబోయే తరాల మీద భారం మోపేలా కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన ఉందన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఘనత కేసీఆర్‌దని మండిపడ్డారు. తెలంగాణ అవశ్యకతకు సంబంధించిన నీళ్లు, నిధులు నియమాకాలు ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన డబ్బును కేంద్రం ఎప్పుడూ ఆపలేదని ఆమె చెప్పారు. వేలకోట్లు అప్పులు తెచ్చి ఒక్క ప్రాజెక్ట్‌ను కూడా సరిగా పూర్తి చేయలేదన్నారు.

### చంద్రబాబు బెయిల్‌ను సవాల్ చేస్తూ

# సుప్రీంకోర్టుకు సీఐడీ

- చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై... ఏపీ సీఐడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

-హైకోర్టు తీర్పు న్యాయసమ్మతం, చట్టసమ్మతం కాదన్న పొన్నవోలు..

వివరాలు 2లో



# మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల చేసిన సీఎం



అమరావతి జనవాహిని
అయితే కోవిడ్–19 తర్వాత ఇలాంటి మరణాలు ఎక్కువగా రికార్డ్ కావడంతో, ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం నిధులు విడుదల చేశారు. దీంతో డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 కుటుంబాలకు రూ.161.86 కోట్ల లబ్ధి చేకూరింది. క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ ఏమన్నారంటే:" ఇవాళ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా.. ఒక మంచి కార్యక్రమాన్ని సూళ్లూరు పేటలో జరుపుకోవా లని అనుకు న్నాం.

- మిగతా 2లో పేజీలో



## రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్?దే

- అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తాం
- పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

# యుద్ధానికి కాస్త విరామం..

- ఇజ్రాయెల్?-హమాస్? మధ్య సయోధ్య!
- 5రోజుల పాటు యుద్ధానికి బ్రేక్?!



గాజా,నవంబర్21 జనవాహిని
పశ్చిమాసియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తున్న హమాస్–ఇజ్రాయెల్ మధ్య పోరాటానికి కొన్ని రోజులు విరామం ప్రకటించే అవకాశముంది. ఈ మేరకు ఇరుపక్షాల మధ్య సంధి కుదిరే అవకాశాలు సైతం మెరుగయ్యాయి. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియా ప్రకటన చేశారు. ఐదు రోజుల పాటు ఇజ్రాయెల్–హమాస్ మధ్య పోరుకు బ్రేక్? పడే అవకాశముందని సమాచారం. గాజాలో భీకరంగా పోరాటం జరుగుతున్న వేళ.. ఉగ్రసంస్థ హమాస్ ఓ కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నట్లు హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియా ప్రకటించారు. ఈ మేరకు

- మిగతా 2లో పేజీలో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్లు వెనక్కి

## ఎన్నికల్లో ప్రజలెవరూ ఆగం కావొద్దు

## ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలి

## అసైన్డ్ భూముల రైతులకు హక్కులు కల్పిస్తాం

## దుబ్బాక కార్నర్ మీటింగ్‌లో మంత్రి కేటీఆర్



దుబ్బాక,నవంబర్21 జనవాహిని
కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అధికారం ఇస్తే.. 55 ఏళ్లు రాష్ట్రాన్ని చావగొ ట్టారని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఆ పార్టీకి మరోసారి అవకాశమిస్తే.. మళ్లీ 50 ఏళ్లు వెనక్కిపోతామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలెవరూ ఆగం కావొద్దని.. అందరం ఒక్కటై ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డిసెంబర్ 3 తర్వాత అసైన్డ్ భూములు కలిగిన రైతులకు హక్కులు కల్పిస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి 11 సార్లు ఛాన్స్ ఇస్తే.. 55 ఏళ్లు రాష్ట్రాన్ని చావగొట్టారని దుయ్యబట్టారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి.. కాంగ్రెస్

### సీతారామ ప్రాజెక్టుతో

## వజ్రపు తునకలా ఖమ్మం జిల్లా



- ప్రాజెక్టు కింద నీళ్లు పారితే గతంలో పన్ను వసూలు
- బీఆర్?ఎస్? ప్రభుత్వం వచ్చాక పన్నులు రద్దు చేశాం
- 3650 కుటుంబాలకు పోడు భూముల పట్టాలు పంపిణీ
- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం
- వైరా? ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్?

వైరా?,నవంబర్21 జనవాహిని
: వైరా ప్రాజెక్టు కింద నీళ్లు పారితే గతంలో పన్నులు వసూలు చేశారు.. కానీ బీఆర్?ఎస్? ప్రభుత్వం వచ్చాక పన్నులు రద్దు చేశామని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గంలో జరిగిన బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభ లో కేసీఆర్? పాల్గొని..

## కాంగ్రెస్ ను నమ్మితే ఆగమవ్వుడు ఖాయం

- బీఆర్?ఎస్? పాలనలోనే హుస్నాబాద్? అభివృద్ధి
- కేసీఆర్? వచ్చాక ఎస్సీలకు 10 శాతం రిజర్వేషన్లు
- హుస్నాబాద్ రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి హరీశ్?రావు



# సీతారామ ప్రాజెక్టుతో వజ్రపు తునకలా ఖమ్మం జిల్లా

(మొదటి పేజీ తరువాయి)




ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్?ఎస్? చేసిన అభివృద్ధి పనులను వైరా సభకు విచ్చేసిన ప్రజలకు వివరించారు. పోడు భూముల పంపిణీ కింద 3650 కుటుంబాలకు 7140 ఎకరాలకు పట్టాలు ఇచ్చామని సీఎం కేసీఆర్? తెలిపారు. ఈ పోడు భూములు ఇవ్వడంతో పాటు వారికి రైతుబంధు అమలు చేశామన్నారు. అలాగే పోడు భూములకు సంబంధించి పోలీసు కేసులను ఎత్తివేశామని వివరించారు. మరోవైపు 3,659 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని.. వీటిలో వైరాలో 45 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామన్నారు. రైతులకు 3 గంటల విద్యుత్? చాలని కాంగ్రెస్? నేతలు అంటున్నారని మండిపడ్డారు. మూడు గంటల విద్యుత్? ఇస్తే పొలానికి సరిపడా నీళ్లు ఎలా పారుతాయని సభకు వచ్చిన ప్రజలను సీఎం కేసీఆర్? ప్రశ్నించారు. కాంగ్రెస్? నాయకులు రైతులకు 10 హెచ్?పీ మోటార్లు పెట్టుకోవాలని సూచిస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు తెలంగాణలో 30 లక్షల పంపు సెట్లు ఉన్నాయి.. 30 లక్షల పంపు సెట్లకు ఇలా వేస్తే రూ.30 వేల కోట్లు కావాలని అన్నారు. ఆ 10 హెచ్?పీ పంపు సెట్లను పెడితే రైతులకు ఆ డబ్బులు ఎవరు ఇవ్వాలన్నారు. పల్లెల పరిస్థితి కాంగ్రెస్? పాలన ఎట్లా ఉండే.. ఇప్పుడు ఎట్లా ఉండే ఎన్ని మార్పులు వచ్చాయి. ఇవన్నీ మీరు గమనించాలి. వైరా గ్రామ పంచాయతీగా ఉండేది.. దీనిని మున్సిపాలిటీ చేసుకున్నాము. వైరాలో భయంకరమైన కరవు ఉంది. కాంగ్రెస్? వస్తే ఇందిరమ్మ రాజ్యం తీసుకుని వస్తామని అన్నారు. ఎందుకు ఆ ప్రభుత్వం. పోడు భూములు ఇచ్చి రైతుబంధు ఇచ్చాము. కాంగ్రెస్? గెలిస్తే వైకుంఠపాళిలో పెద్దపాము మింగినట్లే. ఈ నోట్ల కట్టల ఆసాములకు కోట్లు విలువ చేసే ఓటుతోనే బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ తొమ్మిదేళ్లలో వ్యవసాయ రంగాన్ని మంచిగా అభివృద్ధి చేసుకున్నామని.. అందుకే రాష్ట్రంలో 3 కోట్ల టన్నుల ధాన్యం పండుతోందని సీఎం కేసీఆర్? హర్షించారు.

సీతారామ ప్రాజెక్టు పూర్తయితే ధాన్యం ఉత్పత్తి 4 కోట్ల టన్నులకు చేరుతుందని చెప్పారు. దేశానికి అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. మిషన్? భగీరథ కింద నీళ్లు ఇస్తేనే ఓటు వేయాలని ప్రజలకు చెప్పామని.. ఐదేళ్లలో మిషన్? భగీరథ పూర్తి చేస్తామని చెప్పి నిరూపించామన్నారు. సీతారామ ప్రాజెక్టు( పూర్తయితే పంటలకు ధోకా ఉండదని పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా మరో 30 వేల ఎకరాలకు నీళ్లు పారిస్తామని.. అప్పుడు ఖమ్మం జిల్లా వజ్రపు తునకలా మారుతుందని తెలిపారు. నోట్ల కట్టల ఆసాములకు కోట్ల విలువ చేసే ఓటుతోనే బుద్ధి చెప్పాలని సీఎం కేసీఆర్? కోరారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్లు వెనక్కి

(మొదటి పేజీ (తరువాయి)

నేతలు లక్ష్యంగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి ఎద్దు తెలియదు - వ్యవసాయం తెలియదని కేటీఆర్ మండిపడ్డారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నారని.. ధరణి తీసేసి పట్వారీ వ్యవస్థ తెస్తామని భట్టి విక్రమార్క చెబుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల వ్యవహారం కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా ఉంటదని ఎద్దేవా చేసారు. ఈ క్రమంలోనే దుబ్బాకలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. తట్టెడు మట్టి కూడా వేసి అభివృద్ధి చేయలేని ఆయనకు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పొరపాటు చేస్తే 50 ఏళ్లు వెనక్కి పోతామని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ వాళ్లు మళ్లీ 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్తారని.. చీకటి రోజులు తెస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 3 తర్వాత 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడ బిడ్డకు సౌభాగ్య లక్ష్మి కింద నెలకు రూ.3000 ఇస్తామని కేటీఆర్ తెలిపారు. దశల వారీగా ఆసరా పింఛన్ రూ.5 వేలకు పెంచుతామన్నారు. జనవరి నెల నుంచి కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్‌లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇవన్నీ జరగాలంటే అందరం ఒక్కటై.. ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎదుర్కోలేక..



కాంగ్రెస్ కార్యకర్త ఒకరు కొత్త ప్రభాకర్‌ను కత్తితో పొడిచారన్న కేటీఆర్.. ఓటు పోటుతో కాంగ్రెస్, బీజేపీలను పొడిచి పొడిచి ఓడగొట్టాలన్నారు. ప్రజలు ఆగమాగం కావొద్దని.. ప్రభాకర్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 3న దుబ్బాకలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని సూచించారు. హరీశ్‌రావు, తాను కలిసి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని.. కావాల్సిన ప్రతి పని చేస్తామని హామీ ఇచ్చారు. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుంది. డిసెంబర్ 3 తర్వాత అసైన్డ్ భూములు కలిగిన రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తాం. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు తప్ప నాణ్యమైన కరెంటు ఇచ్చిన దాఖలాలు లేవు. హస్తం పార్టీకి 11 సార్లు అవకాశం ఇస్తే 55 ఏళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది. దుబ్బాక ఉప ఎన్నికలో బీజేపీకి అవకాశం ఇస్తే తట్టెడు మట్టి కూడా వేయలేదు. మళ్లీ వేరే పార్టీకి అవకాశం ఇస్తే మోసపోతాం. కొత్త ప్రభాకర్‌రెడ్డికి నేను, హరీశ్‌రావు మద్దతుగా నిలిచి స్థానిక సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు.

## చంద్రబాబు బెయిల్‌ను సవాల్ చేస్తూ
# సుప్రీంకోర్టుకు సీఐడీ

విజయవాడ,నవంబర్21 **అంకురం** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై... ఏపీ సీఐడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీఐడీ సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినట్లు ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. హైకోర్టు తీర్పు న్యాయసమ్మతం, చట్టసమ్మతం కాదన్న పొన్నవోలు... చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడం దురదృష్టకరమని ఆక్షేపించారు. స్కిల్ కేసులో ఆర్థిక అవకతవకలపై తగిన సాక్ష్యాధారాలు సమర్పించినా హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించామని ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో చంద్రబాబుకు సోమవారం హైకోర్టు బెయిలు మంజూరు చేసింది. చంద్రబాబు, టీడీపీ ఖాతాలకు నిధులను మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలూ సమర్పించలేకపోయిందని.. ఇప్పటికే హైకోర్టు తేల్చిచెప్పింది. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు చంద్రబాబుకు రిమాండ్ విధించాలని అభ్యర్థించక ముందే తగిన ఆధారాలను సేకరించి ఉండాల్సిందని అభిప్రాయపడింది. నిధులు టీడీపీ ఖాతాలోకి చేరాయనేందుకు దర్యాప్తు సంస్థ వద్ద ఆధారాలేవీ లేవని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని దర్యాప్తు లోపంగా భావిస్తున్నామని పేర్కొంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

# మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల చేసిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నాం. మనం ఇవ్వాలనుకున్న, చేయాల నుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూ డదనే ఉద్దేశంతో ఓఎన్జీసీ పైపు లైన్ ద్వారా నష్టపోతున్న మత్స్యకా రులందరికీ సాయం చేసేందుకు ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. 'నిజానికి ఇవాళ తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారం వద్ద పూడిక తీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలను కున్నాం. ఆ కార్యక్రమం వీలునుబట్టి ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతాం. ఇవాళ ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల, జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటు ంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7500 మంది, మొత్తంగా 23,458 మంది ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నాం.

# యుద్ధానికి కాస్త విరామం..

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక మాధ్యమంలో పోస్ట్ కూడా చేశారు. హమాస్, ఇజ్రాయెల్ రక్షణదళం-%×ఐఖీ%కు మధ్య జరుగుతున్న పోరాటంలో సామాన్య ప్రజలే ఎక్కువగా బలైపోతున్న నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య సంధి కుదిర్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.ఖతార్ మధ్యవర్తిత్వంలో ఈజిప్టు, కొన్ని అరబ్ దేశాలు, అమెరికా కొద్దిరోజులుగా సంధి కుదిర్చేందుకు ఇరుపక్షాలతో చర్చలు జరుపుతున్నాయి. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రసంస్థ అపహరించిన బందీలను విడుదల చేసే వరకూ దాడులు ఆపబోమని.. ఇజ్రాయెల్ చెబుతోంది.

ఈ నేపథ్యంలో సంధి ప్రయత్నాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు సోమవారం అమెరికా అధ్యక్షుడు బైడెన్ వెల్లడించారు. తాజాగా హమాస్ సంస్థ అధిపతి ఇస్మాయిల్ హనియా కూడా ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం 5 రోజుల పాటు సంధికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిసింది. ఈ ఐదు రోజులు క్షేత్రస్థాయిలో కాల్పుల విరమణ,
దక్షిణ గాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు తగ్గించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రతిగా 50 నుంచి 100 మంది బందీలను హమాస్ విడుదల చేస్తుంది. విడుదల చేసే బందీల్లో సామాన్య పౌరులు, విదేశీయులు ఉంటారు. బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ సైనికులను విడుదల చేయబోమని హమాస్ చెప్పినట్లు తెలిసింది.

# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్?దే

వనపర్తి,నవంబర్21: బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి.. రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పులపాలు చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వనపర్తి జిల్లాలోని విజయభేరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని.. బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు.

బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి.. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పులపాలు చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయ భేరి సభలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో అన్నదాతలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న రేవంత్.. రైతన్నకు భరోసా కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో హస్తం పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించిన రేవంత్... పదేళ్ల కేసీఆర్ పాలనలో నిధులన్నీ గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకే మళ్లించారని వెనుబడిన పాలమూరును మరింత వెనకకు నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆగర్భ శ్రీమంతులుగా కల్వకుంట్ల కుటుంబ మాత్రమే బాగుపడిందని.. యావత్తు ప్రజానికం అప్పుల ఊబిలోకి జారుకుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో రూ. లక్ష కోట్లు దోపిడీ చేసి.. లక్షలాది రూపాయలు సంపాదించుకొని ఈరోజు కేసీఆర్, కేటీఆర్ వారి పార్టీలో ఉన్నవాళ్ల కలలు మాత్రమే నెరవేరాయి. ఈ పది సంవత్సరాల్లో ఎవరైనా బాగుపడ్డారంటే.. ఎవరైనా ఆగర్భ శ్రీమంతుడు అయ్యారంటే.. ఎవరికైనా ఫామ్ హౌస్?లు వచ్చాయంటే.. ఎవరైనా విలాసవంతమైన జీవితం గడుపుతున్నారంటే అది కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమేనని అన్నారు. ఇక అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచడం కాదని.. మీ అభివృద్ధి.. మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని అది మీరు వేసే ఓటు నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని.. కేసీఆర్ కుటుంబం.. పార్టీ నేతల కలలు మాత్రమే నెరవేరాయని విమర్శించారు. మంత్రి నిరంజన్ రెడ్డిపై రేవంత్ ఫైర్..: లక్ష కోట్ల కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం మూడేళ్లకే ఇసుక కదిలింది.. మేడిగడ్డ కూలిందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిపై విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి.. లాల్చీ వేసుకున్న ప్రతివాడూ లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టిన ప్రతివాడూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదంటూ మంత్రి నిరంజన్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పంచె కట్టుకుని నిరంజన్ రెడ్డి తనకు తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కేబినెట్?లో అత్యంత అవినీతిపరుడని ఆరోపించారు. గుడి, బడి అని తేడా లేకుండా కబ్జాలు చేశారని వందల ఎకరాల్లో ఫామ్ హౌస్‌లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 59 ఏళ్లలోపు చనిపోయిన రైతులు 83వేలు ఉంటే.. కేంద్రం లెక్కల ప్రకారం మరో 9 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని.. దీంతో 91వేల రైతుల చావులకు వ్యవసాయశాఖ మంత్రి నిరంజ్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. రైతు ఆత్మహత్యలను ఆపేందుకే కాంగ్రెస్ రైతు భరోసా పథకం ప్రకటించిందని తెలిపారు. పదేళ్లు కేసీఆర్?కు అవకాశం ఇచ్చారని.. ఒక్క అవకాశం కాంగ్రెస్? పార్టీకు ఇవ్వమని అభ్యర్థించారు.

# కాంగ్రెస్?ను నమ్మితే ఆగమవ్వుడు ఖాయం

హుస్నాబాద్,నవంబర్21: ఎన్నికలకు తక్కువ సమయం ఉండడంతో రాష్ట్రంలో ప్రధాన పార్టీలు ప్రచార జోరును పెంచాయి. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. అధికార ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షాలు ఎత్తి చూపుతున్నాయి. 10 ఏళ్ల అభివృద్ధినే అస్త్రంగా చేసుకుని బీఆర్ఎస్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి హరీశ్ రావు ఇవాళ హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్?,

టీడీపీ పాలనలో హుస్నాబాద్? అభివృద్ధి చెందలేదని మంత్రి హరీశ్?రావు అన్నారు. హుస్నాబాద్?లో రోడ్? షోలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్? పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్?ఎస్? పాలనలోనే నియోజకవర్గ ? అభివృద్ధి జరిగిందని తెలిపారు. కోహెడ మండలంలోని అన్ని గ్రామాలకు భవనాలు మంజూరు చేశామని వెల్లడించారు. కేసీఆర్? వచ్చాక ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు వచ్చాయన్న మంత్రి.. సర్పంచ్?లు, ఎంపీటీసీలకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. కరోనా వచ్చినప్పుడు నియోజకవర్గ కాంగ్రెస్? నేతలు ఎక్కడికి వెళ్లారంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్? నేతలను నమ్మితే మోసపోవడం ఖాయమని రాష్ట్ర మంత్రి హరీశ్ ?రావు వ్యాఖ్యానించారు. హస్తం నాయకులు ప్రకటించిన మేనిఫెస్టో కంటే బీఆర్?ఎస్? మేనిఫెస్టో చాలా నయమని చెప్పారు. తమ ప్రభుత్వం 24 గంటల కరెంట్? ఇస్తుంటే.. రేవంత్? రెడ్డి మాత్రం కేవలం 3 గంటలు సరిపోతుందంటున్నారని హరీశ్ ?రావు మండిపడ్డారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో చెక్‌డ్యామ్‌లు కట్టుకున్నాం. రైతుబంధు పెట్టి దుబారా ఖర్చు చేస్తున్నారని ఉత్తమ్ అంటున్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు జీరో అవుతుంది. బీఆర్ఎస్? గెలిస్తేనే రైతుబంధు డబ్బులు వస్తాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వబోతున్నాం. రాష్ట్రంలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా ఇవ్వబోతున్నాం. బీఆర్?ఎస్? గెలిచిన వెంటనే జనవరి నుంచి సన్న బియ్యం ఇస్తామని అన్నారు. కేసీఆర్? అంటే రాష్ట్ర ప్రజలకు నమ్మకమని.. మంత్రి హరీశ్ ?రావు అన్నారు. కేసీఆర్? పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత బీఆర్?ఎస్?దే అని.. గీత, నేత కార్మికులకు పింఛన్? ఇస్తున్నామని చెప్పారు. అధికారం కోసం కాంగ్రెస్? నేతలు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు.

# పునర్వ్యవస్థీకరణ హామీల అమలుపై పరిష్కారం చూపండి

విజయవాడ,నవంబర్21 :ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలుపై కేంద్ర హోం శాఖ ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహిస్తోంది. హోం శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఈ సమావేశం జరుగుతోంది. ఏపీ విభజన జరిగి దాదాపు పదేళ్లు కావస్తున్నా ఇంకా చాలా అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ గుర్తు చేస్తోంది. ఇదే విషయంపై ఇప్పటికే సీఎం జగన్ పలుమార్లు ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. కాగా.. తాజాగా ఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరవుతున్నారు. ఏపీ తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని అధికారులు హజరయ్యారు. తెలంగాణ నుంచి ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఈ సమావేశంలో 13వ షెడ్యూల్‌లో ఉన్న సంస్థలపై ప్రధాన చర్చ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మరో వైపు ఢిల్లీలో కీలక సమావేశం జరుగుతున్న సందర్భంలో ఏపీ అభిప్రాయాలు తెలిపేందుకు సీఎం జగన్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హోంశాఖ సమావేశంలో చెప్పాల్సిన విషయాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. విభజన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్రానిదే అని సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా అప్పులు, అదాయం పంపిణీపై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

# తొమ్మిదేళ్ల పాలనలో వేలకోట్ల అప్పులలు

(మొదటి పేజీ (తరువాయి)

కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత అధ్వానంగా ఉందని, ఫిల్లర్లు కుంగిపోవడం మామూలు విషయం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశాడని పేర్కొన్నారు. తాటికొండ రాజయ్యను ఉప ముఖ్యమంత్రిని చేసి ఆరు నెలల్లోనే ఆ పదవి నుంచి తొలగించారన్నారు. కేసీఆర్ ప్రజలు గురించి కాకుండా కేవలం కుటుంబం గురించే ఆలోచిస్తున్నారని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ప్రశ్న పత్రాలు లీకు చేయడం సిగ్గుచేటన్నారు. విద్య ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్రంలో 11 యూనివర్శిటీల్లో 2 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 3016 నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదు.. ఉద్యోగాలు భర్తీ చేయలేదు అని ఆమె తెలిపారు. 17 సార్లు ప్రశ్నపత్రాలు లీక్ చేసి నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకునేలా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రైతుల ఆత్మహత్యలపై నిర్మలా సీతారామన్ కామెంట్స్ ప్రజలకు ఉపయోగపడే పని ఏదీ బీఆర్ఎస్ చేయడం లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని అధ్వాన్నంగా తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో 6 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం తెలంగాణకు జాతీయ పసుపు బోర్డును మోదీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చాక ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తీసుకువచ్చిన మతపరమైన రిజర్వేషన్లను తొలగిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని, రాజ్యాంగం ప్రకారం ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్సు తీసుకురావడం సాధ్యం కాదని చెప్పారు. జనవరి 22న అయోధ్య దర్శనానికి తెలంగాణ వృద్దులను ఉచితంగా తీసుకెళ్తామన్నారు. ప్రధాన మంత్రి కావాలని కేసీఆర్ ప్రాంతీయ పార్టీనీ జాతీయ పార్టీగా మార్చారనిన్నారు. అభివృద్ధి పేరుతో అప్పుడు చేస్తున్నారు తప్పా.. ఏం చేయడం లేదన్నారు. హైదరాబాద్‌లో ఎప్పటినుంచో ఉన్న కంపెనీలను చూపిస్తూ అభివృద్ధి అంటున్నారని, కానీ ఇతర జిల్లాలలో మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు.

# జగదీశ్?రెడ్డిని గెలిపిస్తే సూర్యాపేటకు డ్రై పోర్టు

సూర్యాపేట,నవంబర్21 కాంగ్రెస్? పాలనలో మూసీ ప్రాజెక్టు ను నాశనం చేశారని.. సూర్యాపేటలో ఏళ్ల తరబడి మురికి నీళ్లు ఇచ్చారని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్? అన్నారు. ఇప్పుడు బీఆర్?ఎస్? ప్రభుత్వంలో పెన్ ?పహాడ్? కాలువలో ఏడాదంతా నీళ్లు వస్తున్నాయని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభ లో కేసీఆర్? పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్? పార్టీపై విమర్శలు చేశారు.రైతులకు 3 గంటల విద్యుత్? చాలని కాంగ్రెస్? నేతలు చెబుతున్నారని.. మరి మూడు గంటల విద్యుత్? ఇస్తే పొలానికి సరిపడా నీళ్లు పారుతాయా అంటూ సీఎం కేసీఆర్? ప్రశ్నించారు. అలాగే రైతులు 10 హెచ్?పీ మోటార్లు పెట్టుకోవాలని కాంగ్రెస్? నాయకులు అంటున్నారని.. తెలంగాణలో 30 లక్షల పంపు సెట్లు ఉన్నాయని.. ఈ అన్ని పంపు సెట్లకు కలిపి రూ.30 వేల కోట్లు కావాలని చెప్పారు. అయితే ఈ మోటారు పంపు సెట్లకు డబ్బులు ఎవరు ఇవ్వాలని సభలో ఉన్న ప్రజలను ప్రశ్నించారు. కాంగ్రెస్? పాలనలో సూర్యాపేటకు ఏళ్ల తరబడి మురికి నీళ్లు ఇచ్చారని.. లక్షన్నర మంది ఫ్లోరైడ్?(%ఖీశ్రీబశీతీఱవ%) బారిన పడిన వారు ఉన్నారని సీఎం కేసీఆర్? గుర్తు చేశారు. కేంద్రం వ్యవసాయానికి మీటర్? పెట్టాలని షరతు విధించిన విషయాన్ని తెలిపారు. సాగుకు మీటర్లు పెట్టేందుకు అంగీకరించకపోతే నిధుల్లో కోత పెడతామని హెచ్చరించి.. రాష్ట్రానికి వచ్చే నిధుల్లో రూ.25 వేల కోట్లు కోత పెట్టారని ఆరోపించారు. అప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్? తెలంగాణ ప్రభుత్వం మీటర్లు పెట్టకపోవడం వల్లే కోతపెట్టినట్లు చెప్పారని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో 3 కోట్ల టన్నుల ధాన్యం పండుతోందని..
ఈ ధాన్యాన్ని 7500 కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నామని సీఎం కేసీఆర్? వివరించారు. రైతు బంధు దుబారా అని ఆరోపణలు చేస్తున్నారని.. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని కాంగ్రెస్? వాళు సవాల్? విసురుతున్నారని మండిపడ్డారు. ధరణి పేరుతో ప్రభుత్వం చేతిలో ఉన్న అధికారాన్ని రైతుల చేతిలో పెట్టామన్నారు.

# పేదింటి బిడ్డగా మీ కష్టాలు తెలుసు..

## నన్ను గెలిపిస్తే మీ కష్టాలు తీరుస్తా.... బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి







పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్).. మంథని నియోజకవర్గంలో రామగిరి మండలం సెంటనరీ కాలనీ మరియు కల్వచర్ల మరియు బేగంపేట్ విలెజ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకున్న చల్ల నారాయణ రెడ్డి గారు.

నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ...

బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి నాయకత్వంలో బహుజన రాజ్యాన్ని సాధించుకుందాం...

ప్రవీణ్ కుమార్ గారు గురుకుల పాఠశాలను అభివృద్ధి చేసి ప్రతీ ఒక్క పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు. కానీ విద్యార్థులకు ఉపాధి కల్పించలేక పోయానని, ప్రవీణ్ కుమార్ గారే ప్రత్యక్ష రాజకీయాలు వస్తే ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థులకు ఉద్యోగ కల్పనా కోసం బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావాలి, అర్ ఎస్ పి సీఎం కావాలి...

వారి మార్గదర్శకంలో, వారి అడుగులో అడుగులు వేస్తూ, అభివృద్ధి దిశగా మంథని నియోజకవర్గంలో బహుజన జెండా ఎగరేస్తా...నియోజకవర్గ ఓటరు మహాశయులు ఏనుగు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి,బహుజనుల రాజ్యాన్ని సాధించుకుందాం...

ఇన్ని ఏండ్లు ఓటు వేశారు కానీ ఏ ఒక్క నాయకుడు మిమ్మల్ని దగ్గరకు తీయలేదు, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు. నన్ను ఒక్కసారి గెలిపించండి.మీ ఇంట్లో బిడ్డగా లెక్క, మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకుంటా...

కష్టాలు తెలిసిన వ్యక్తిని, కడుపులో పెట్టుకొని చూసుకుంటా...నన్ను మెజారిటీతో గెలిపించండి ఇండ్లు లేని పేదలకు ఇండ్లు కట్టిస్తా...

ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడడండి, నేను అభివృద్ధి చేసి చూపిస్తా...

జై భీం! జై బీఎస్పీ

## శ్రీ త్యాగరాజ స్వామి దేవస్థానం నందు శివపార్వతుల పంచలోహ ఉత్సవ విగ్రహముల ప్రతిష్ఠ మరియు కార్తీక వనభోజన మహోత్సవ ఆహ్వానము



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21. జనవాహిని న్యూస్. స్థానిక నంద్యాల పట్టణంలో స్టేట్ బ్యాంక్ కాలనీ, త్యాగరాజ నగర్ యందు వెలసిన శ్రీ సీతారామలక్ష్మణ హనుమాత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు శ్రీ శివపార్వతుల పంచలోహ ఉత్సవ విగ్రహముల ప్రతిష్ట మరియు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట నవంబర్ 24వ తేదీ శుక్రవారం మరియు నవంబర్ 25వ తేదీ శనివారం స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయం శరత్ ఋతువు కార్తీకమాసం శుద్ధద్వాదశి మరియు శుద్ధ త్రయోదశి సదరు తెలిపిన ప్రతిష్టాపన కార్యక్రమములు జరుపుటకు బ్రాహ్మణోత్తములు నిర్ణయించడమైనది. నవంబర్ 24వ తేదీ శుక్రవారం ఉదయం 8:45 ని%××% గోపూజ గణపతి పూజ, పుణ్యాహవచనము, యాగశాల ప్రవేశము, ఋత్విగ్వరణము, కంకణధారణ, పంచగవ్య ప్రాశణ, మాతృక పూజ, కళశస్థాపనము, జపాదులు, జలాధివాసము, అగ్ని ప్రతిష్ట అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరుగును. నవంబర్ 25వ తేదీ శనివారం కార్తీక మాసం బహుళ త్రయోదశి ప్రాతఃకాల పూజా, జపాదులు, యంత్రాలకు అభిషేకము, గణపతి, లక్ష్మీ గణపతి, నవగ్రహ, మూర్తి హోమము, దీక్షా హోమము, క్షీరతర్పణము, గర్త పూజ, ప్రాణ ప్రతిష్ట, కళశ మార్జనము, ఆశీర్వచనము అనంతరం తీర్థ ప్రసాద వినియోగము జరుగును. కావున యావన్మంది నాయి బ్రాహ్మణ సోదర, సోదరీమణులు, భక్తాదులు, ప్రజలు శ్రీ స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము నందు పాల్గొని శ్రీ స్వామివారి కృపా కటాక్షములు పొందవలసిందిగా ప్రార్థన్న

# అప్పుల భారం మోపిన కెసిఆర్ ను ఓడిద్దాం

## ఇందిరమ్మ పాలన తీసుకొస్తున్న కాంగ్రెస్ కు ఓటేద్దాం
## మాటల ఎమ్మెల్యే చేతల ఎమ్మెల్యే కాదు
## కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (జనవాహిని న్యూస్): రాష్ట్ర కెసిఆర్ తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి ఇప్పుడు తెలంగాణలోని పుట్టిన పిల్లల నుండి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరి తలపై ఒక లక్ష 25 వేల అప్పు భారాన్ని మోపాడని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంకతల టేకులపల్లి బాల్ రెడ్డి గూడెం తదితర గ్రామాల్లో పర్యటించారు, అప్పుల భారం మోపిన ముఖ్యమంత్రి కి అవకాశం ఇద్దామా లేక ఇందిరమ్మ పాలన తీసుకొస్తున్న కాంగ్రెస్ కు ఓటు వేద్దామా మీరే ఆలోచించండి అని మాజీమంత్రివర్యులు శ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మోమిన్ పెట్ మండలం బాల్ రెడ్డి గూడ, చీమల్దరి, చక్రంపల్లి, దేవరంపల్లి, ఎన్కెతల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాద్ కుమార్ గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తన గెలుపు ఖాయమని తెలిసి కొంతమంది బీఆర్ఎస్ చోటామోటా లీడర్లు తనను ఓటమిపాలు చేయాలని చూస్తున్నారని, తనను ఓడించడం కేసీఆర్, కేటీఆర్, ఆనంద్ ల వల్లనే కాదని వీరి వల్ల ఏమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# రామగిరి ఎస్సై కటిక రవిప్రసాద్ అవగాహన సదస్సు



పెద్దపల్లి: రామగిరి (జనవాహని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగుండం పోలీస్ కమిషనరేట్, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కల్వ చర్ల గ్రామంలో ఈరోజు రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ గారు ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు, యువతకు మరియు రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అందరినీ ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణం లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపినారు. అటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించాలని తెలియజేయడం జరిగింది. ఎవరికైనా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# ప్రపంచ మత్స్య దినోత్సవం..!



ఆత్మకూరు. నవంబర్ 21.

జనవాహిని న్యూస్.ఆత్మకూరు ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ భాషా,బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ మరియు బెస్త సంఘీయులు ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా వెలుగోడు రిజర్వా యర్ నందు చేప పిల్లల బ్రీడ్ వదిలారు. కలెక్టర్ గారి కార్యాలయం నందు లబ్ధిదారులకు 15 మోపెడ్లను వ్యాపార నిమిత్తము సబ్సిడీపై కలెక్టర్ డా.మనజీర్ జీలానీ సమూన్ గారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, మత్స్యశాఖ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరల్డ్ టెలివిజన్ డే నిర్వహించిన నంద్యాల టీవి టెక్నీషన్ అసోసియేషన్



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21.

జనవాహిని న్యూస్. వరల్డ్ టెలివిజన్ డే సందర్భముగా నంద్యాల చాబోలు రాస్తా నందు వాసవి వృధా ఆశ్రమం లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించిన అనంతరం సభ వేదిక ఏర్పాటు చేసిన నంద్యాల టీవి టెక్నీషన్ అసోసియేషన్. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష మరియు మునిసిపల్ చైర్ పర్సన్ మాబునిసా ఈ సందర్భముగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష మాట్లడుతూ మందుగా అందరికీ వరల్డ్ టెలివిజన్ డే శుభాకాంక్షలు తెలియచేస్తు తన పాత రోజులో టీవి తో తనకు అవినాభావ సంబంధం చెప్తూ,టెక్నీషన్లు కొరుకు స్కిల్ డెవలప్మెంట్ విషయం నందు ఎమ్మెల్యే తో చేర్చించి ముందుకి తీసుకవెళ్తా అన్ని చెప్పారు,

అలాగే చైర్ పర్సన్ మాబునిస మాట్లాడుతూ ఈ రోజు సేవ కార్యక్రమము నందు పాలుగొనడం సంతోషగా వుంది అన్ని టెక్నిషన్ అందరికి టెలివిషన్ డే శుభాకాంక్షలు తెలియచేస్తూ అన్న ప్రసాద వితరణ చేసి టీవి యూనియన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమము నందు నంద్యాల టీవి యూనియన్ కర్యవర్గ సభ్యులు మరియు సభ్యులు పాలుగోన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు

## కాంగ్రెస్ ఓటేస్తే పథకాలు రావు
## ఓటేసి గెలిపిస్తే వికారాబాద్ అభివృద్ధి చేస్తా...
## ఎమ్మెల్యే మెతుకు ఆనంద్












వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (జనవాహిని న్యూస్): ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోమిన్ పేట మండలం దుర్గం చెరువు మొరంగపల్లి చంద్రయన్ పల్లి కాసులాబాద్ బూరుగుపల్లి రాల్లగూడపల్లి లచ్చి నాయక్ తండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత బహుజనుల కోసం అనేక సంక్షేమ పథకాలను అందులో భాగంగానే కెసిఆర్ కిట్ కళ్యాణ లక్ష్మి ఆసరా పెన్షన్ ఇంటింటికి నల్ల నీళ్లు రైతుబంధు రైతు బీమా గురుకుల పాఠశాలలు ఒంటరి మహిళలకు పెన్షన్లు వంటి వంటి సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పథకాలు రద్దు అయ్యే అవకాశం ఉందని అన్నారు కారు కు ఓటేస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు వికారాబాద్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన పాలకులు వికారాబాద్ అభివృద్ధిని మరిచారని ఆయన విమర్శించారు వికారాబాద్ కు మెడికల్ కాలేజ్ ఆయుష్ ఆస్పత్రి మంజూరు చేయించినట్లు చెప్పారు ఇంతకుముందు గెలుపొందిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ స్థానికేతరుడైనందున వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు తాను లోకల్ వ్యక్తిని మరోసారి గెలిపిస్తే వికారాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు పాలన సౌలభ్యం కోసం వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు తాను మళ్ళీ గెలిస్తే గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు గ్రామాలను అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

# పోలింగ్ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (జనవాహిని న్యూస్):అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు.మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ శిక్షణ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పిఓలు, ఏపిఓ పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్ ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని ఎలాంటి తప్పులు జరగకుండా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా కంగారు పడకుండా జాగ్రత్తగా విధులను చేపట్టాలని ఆయన సూచించారు. మాక్ పోలింగ్ ను నిర్వహించిన తదనంతరం అన్ని క్లియర్ చేసి పోలింగ్ ను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ముందుగా జెడ్పిహెచ్ఎస్ లో జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ తో పాటు పరిగి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, విజయ కుమారి, మ్యాన్ పవర్ నోడల్ అధికారి దీపా రెడ్డి, డిహెచ్ఎస్ఓ చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.

# తోటకూరకు ఉన్నంత బలం చామకూరకు లేదంటున్న జనం

-మేడ్చల్ జవహర్ నగర్ లో కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం,

-మేడ్చల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని మేడ్చల్ ప్రజలు తెలుపుతున్నారు,

-కాంగ్రెస్ గాలిని చూసి సతమతమవుతున్న బి ఆర్ ఎస్ నాయకులు.



మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా.

జనవాహిని,ప్రతినిధి: నవంబర్21మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కోరుతూ 20వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సోను సరిత ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరుగుతుంది, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని అలాగే తెలంగాణ రాష్ట్ర సారధి రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో తెలంగాణ యువత ప్రజలు నడుస్తున్నారని అందులో భాగస్వామ్యం అవుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తోటకూర వజ్రేష్ యాదవ్ ని అధిక మెజారిటీతో



గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ స్థానికులకు జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ వివరించారు,

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చందర్ యాదవ్, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజు యాదవ్, అశోక్ యాదవ్, కవిత, తదితరులు పాల్గొన్నారు..

# డిప్యూటీ తహసీల్దార్లు అందరూ ప్రతీ నెల తప్పనిసరిగా 10 ఎండియు వాహనాలను,10 ఎఫ్ పి. షాప్ లను తనిఖీ చేయాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్.

- పౌర సరఫరాల విభాగం ద్వారా నిత్యావసర వస్తువులు లబ్ధిదారులకు సక్రమముగా పంపిణీ చేయాలి.

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21. జనవాహిని న్యూస్. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సెంటినరీ హాల్ నందు నంద్యాల జిల్లా లోని ఎండియు ఆపరేటర్లు మరియు చౌక ధరల దుకాణ డీలర్లతో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నంద్యాల జిల్లాలో పౌర సరఫరాల విభాగం ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవహారాలపై సమీక్ష నిర్వహించారు.

ఎండియు ఆపరేటర్లు తప్పనిసరిగా ప్రతీ నెల 1వ తేదీ ఉదయం 7.00 గం.ల నుండి నిత్యావసర వస్తువుల పంపిణీ మొదలు పెట్టి ప్రతీ ఎండియు ఆపరేటర్ 120 మంది కార్డుదారులకు తప్పకుండా పిడిఎస్ రైస్ పంపిణీ చేస్తూ 17వ తేదీలోగా ఎండియు ఆపరేటర్లు వారికి కేటాయించిన ఎఫ్ పి. షాప్ పరిధిలోని అందరు లబ్ధిదారులకు అందచేయాలని ఆదేశించారు. బియ్యంతో పాటు కందిపప్పు మరియు ప్రతీ కార్డు దారునికి 1 కేజీ బియ్యం బదులుగా కేజీ రాగులను లబ్ధిదారులకు సక్రమముగా పంపిణీ చేయాలని ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, అక్రమ వ్యవహారాల్లో పాలుపంచుకొన్నా కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు అందరూ ప్రతీ నెల తప్పనిసరిగా 10 ఎండియు వాహనాలను, 10 ఎఫ్ పి. షాప్ లను తనిఖీ చేసి నివేదికలు అందచేయాలనియూ, స్పందనలో వచ్చిన దరఖాస్తులను విచారించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటరాముడు, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ జిల్లా మేనేజర్ బి. రాజు, ఏఎస్ఓ రవిబాబు,పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు మరియు జిల్లా



పౌర సరఫరాల అధికారి కార్యాలయ సిబ్బంది నంద్యాల జిల్లా లోని ఎండియు ఆపరేటర్లు, మరియు చౌక ధరల దుకాణ దారులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య పెద్దపల్లిబీ రామగిరి

(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్).

రామగుండం పోలీస్ కమిషనరేట్, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాజాపూర్ గ్రామానికి చెందిన కన్నూరి గోపాల్ %ం/శీ% రాములు వాయిస్ 45 సంవత్సరాలు ఎస్సీ అనునాతలు రాజాపూర్ గ్రామపంచాయతీ నందు మల్టిపుల్ జాబ్ వర్కర్ గా ట్రాక్టర్ నడుపుతూ ఉంటాడు. ఇతను గత కొన్ని రోజుల నుండి త్రాగుడుకు బానిసైనాడు. కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు చెప్పినా మద్యం మానకుండా తేదీ 3/11/2023 రోజున అందాద ఉదయం 10 గంటల ప్రాంతంలో త్రాగి వచ్చి ఇంట్లో గొడవ చేసినాడు. తర్వాత కుటుంబ సభ్యులు అందరూ గంగా స్నానం కోసం వెళ్ళినారు. కన్నూరి గోపాల్ గ్రామంలోకి వెళ్లి 11:30 గంటల ప్రాంతంలో గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఏదో పురుగుల మందు తాగినాడని గ్రామ సర్పంచి కుటుంబ సభ్యులకు తెలపగా వెంటనే పెద్ద పెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ నుండి గవర్నమెంట్ కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ల సలహా మేరకు కియా హాస్పిటల్ కరీంనగర్ నందు చేర్పించినారు తర్వాత చికిత్స పొందుతూ కన్నూరి గోపాల్ తేదీ 20/11/2023 రోజున రాత్రి 8:30 గంటల ప్రాంతంలో చనిపోయినాడు. మృతుడికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం కలరు. ఇట్టి విషయంపై మృతుని భార్య కన్నూరి పద్మ, భర్త పేరు: గోపాల్, వయస్సు :40 సంవత్సరాలు,ఎస్సి, వృత్తి: కూలీ, గ్రామం :రాజాపూర్



అనునామే ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది.

# క్యాద్గిర గ్రామస్తులు కాంగ్రెస్ లో చేరిక



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 21 తాండూర్ మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు మహారాజ్ కుమారుడు రోహిత్ మహారాజ్, నవ్య శ్రీ సమక్షంలో మంగళవారం క్యాద్గిర గ్రామస్తులు, మరియు యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. పార్టీ లో చేరిన వారిలో సాయప్ప, రాజు, పాషమియ్య, నవీన్, కుమార్, శ్రీకాంత్, ఇర్ఫాన్, నందు, రాకేష్, రమేష్, శ్రవణ్,సాయి, చిన్నా, రియన్, మెగులప్ప, అంబ్రేష్ , తదితరులున్నారు.

# పైసలకు అమ్ముడుపోతున్న ప్రజలు



పెద్దపల్లి రామగిరి: (జనవాహిని స్టాప్ రిపోర్టర్ రమేష్) . చదువు రాని పేద ప్రజలకు మహిళలకు డబ్బు ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారు ఈ రాజకీయ నాయకులు 200 రూపాయలు కే ఏ పార్టీకైతే ఆ పార్టీకి వెళు న్నారు.ప్రజలు దీనిబట్టి చూస్తే ఓటుకు అమ్మ పోవడం ఖాయం ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికే ఓటు వేసే విధంగా ప్రజలను తయారు చేస్తున్నారు. రాజకీయ నాయకులు ఇందులో భాగంగా మధ్యవర్తులుగా ఉంటూ కింది నాయకులు సొమ్ము చేసుకుంటున్నారు. దీన్ని బట్టి చూస్తే డబ్బులు ఇస్తే ఏ పని అయినా చేసే విధంగా ప్రజలు తయారవుతున్నారు. ఓటర్లు ఆలోచించండి చూసి ఓటేయండి.

# కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీవిద్యార్థులతో పని అనుభవ కార్యక్రమం



పెద్దపల్లి: రామగిరి (జనవాహిని స్టాప్ రిపోర్టర్ రమేశ్)
.కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ ఉద్యాన విశ్వవిద్యాలయం , రామగిరికిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో అధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ విద్యార్థులతో మంగళవారం గ్రామీణ వ్యవసాయ పణి అనుభవం కార్యక్రమం నిర్వహించారు.మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ చదువుతున్న ఏడు మంది విద్యార్థులు కల్వచెర్ల గ్రామానికీ కేటాయించారు. విద్యార్థులు మూడు నెలల రైతులు తో కలిసి వివిధ వ్యవసాయ పనులను రైతుల దెగ్గర నేర్చుకుంటూ కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి శాస్త్రవేత్త సహకారంతో రైతులకు సూచనలు ,సలహాలు,ఇస్తునరు,రైతులు చేసే వ్యవసాయ పనులు ,వారి అనుభవాలను తెలుసుకొని గ్రామం లో నీ ఇత్తర రైతు రైతుల దెగరా కూడా వివిధ పంటలలో చేను సాగు పనులు,మేలు రకం విత్తనాలు,విత్తన శుద్ధి, ఎరువులు, పురుగుమందుల సంబంధించిన సమాచారం సేకరించారు. కార్యక్రమం గ్రామ పటం వేసి అవగాహన కల్పించారు . ఇ ప్రోగ్రామ్ లో కేవికే ఇంఛార్జ్ డాక్టర్ ఎ. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పంటల మీద విద్యార్థుల అవగాహణ తెచ్చుకోవాలి చెప్పరు .ప్రోగ్రాం కి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త లు డాక్టర్.ఎ శ్రీనివాస్ సర్ గారు , డాక్టర్.వెంకణ సర్ గారు, డాక్టర్.వినోద్ సార్ గారు , మరియు గ్రామ సర్పంచ్ గంటా.పద్మవెంకటరమణ రెడ్డి గారు , ఏ ఓ మోహన్ గారు మరియూ గ్రామ రైతులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు .

# హక్కుల సాధనకై వికలాంగుల హక్కుల వంద రోజుల పోరుబాట యాత్ర ప్రారంభం

ఎమ్మిగనూరు టౌన్, నవంబర్ 21, : ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక వికలాంగుల సంక్షేమ కమ్యూనిటీ హాలు కార్యాలయం నందు మంగళవారం జిల్లా విహెచ్ పిఎస్ అధ్యక్షుడు బి సి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కులను, చట్టాలను, రాయితీ, రిజర్వేషన్లు సాధన కోసం డిసెంబర్ 08వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించు పోరుబాట యాత్ర కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా హాజరైన సామాజిక సేవా కార్యకర్త, మల్లేల గ్రూపు అధినేత ఆల్ఫ్రెడ్ రాజు జండా" ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, జిల్లా విహెచ్ పిఎస్ అధ్యక్షుడు బి సి నాగరాజు, రామాంజేయులు మాట్లాడుతూ ఈ పోరుబాట యాత్ర ఆదోని డివిజన్ నుండి ఎమ్మిగనూరు, గొనెగండ్ల, కోడుమూరు మీదుగా నాలుగు రోజుల పాటు 100 కి. మీ, వికలాంగుల హక్కుల పోరుబాట ప్రచార రథం ఈనెల 21వ తేదీ నుండి డిసెంబర్ నెల 11వ తారీకు అన్ని గ్రామాల్లో, మండలాల్లో ప్రచారం కొనసాగుతున్నట్లు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం గడచిన నాలుగున్నర సంవత్సరాలలో వికలాంగులకు సంబంధించిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల మంది వికలాంగులు ప్రభుత్వ సామాజిక సంక్షేమ ఫలాలు అందక ఎన్నో అవస్థలకు గురవుతూ సాధకబాధలు అనుభవిస్తున్నారన్నారు. ఇక్కడ ప్రభుత్వం కేవలం పెన్షన్ మాత్రమే ఇస్తూ వికలాంగులకు సంబంధించిన ఎన్నో హక్కులను, చట్టాలను, రాయితీ, రిజర్వేషన్లను కనుమరుగు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ శాఖకు కార్పొరేషన్కు ఏ ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదని ఆవేదన



వ్యక్తం చేశారు, మరి అలాంటప్పుడు వికలాంగుల సంక్షేమ సాధికారిక ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు, పక్క రాష్ట్రమైన తెలంగాణలో ఇతర రాష్ట్రాలో వికలాం గులకు పెన్షన్ పెంపుతో పాటు అనేక సామాజిక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని ,ఇక్కడ మాత్రం అలాంటి పథకాలు అడుగంటిపో యాయని ఆవేదన వ్యక్తం చేశారు, అందుకే వికలాంగులకు రూ. 6000/- పెన్షన్ పెంపుతో పాటు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా కార్పొరేషన్ ద్వారా వికలాంగులకు రుణాలు మంజూరు చేయాలని, వికలాంగులకు సంబంధించిన కాలనీలు ఏర్పాటు చేసి వికలాంగులకు ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇవ్వాలని మొదలైన డిమాండ్స్ తో ప్రభుత్వ దృష్టికి మా సమస్యలను వెలిబుచ్చుకోవ డానికే ఈ 100 కిలోమీటర్ల వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రను సంకల్పించినట్లు తెలిపారు, ఈ వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రలో గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయిల్లోని వికలాంగులను చైతన్య పరుస్తూ యాత్రను కొనసాగించి డిసెంబర్ నెల 11వ తారీకు కర్నూల్ కలెక్టరేట్ వరకు చేరుకొని అక్కడ కలెక్టర్ దొరవారికి" వినతి పత్రాన్ని(మోమొరాండం) సమర్పిస్తున్నట్లు



తెలియజేశారు,ఈవికలాంగుల హక్కుల పోరు బాట యాత్ర" కు అన్ని నియోజకవర్గాల నుండి మండల కేంద్రాల్లోని వికలాంగులు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మేధావులు, సామాజిక కార్యకర్తలు, వివిధ ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు, వామపక్షాల నేతలు, వివిధ ప్రజాసంఘాల నేతలు, అలాగే వివిధ సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్ అండ్ ఎం ఎస్ పి నేతలు, నాయకులు అందరూ కూడా "వికలాంగుల హక్కుల పోరాట యాత్ర కు వారి, వారి మద్దతును, సంఘీభావమును ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విహెచ్ పిఎస్ కార్యవర్గ సభ్యులు బి సి సోమన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశేషమ్మ, మహిళా నాయకురాలు జయలక్ష్మి, రాములమ్మ, ఎమ్మిగనూరు తాలుకా విహెచ్ పిఎస్ అధ్యక్షుడు కె రామాంజనేయులు, తాలూకా ప్రధాన కార్యదర్శి బి పెద్దయ్య, టౌన్ అధ్యక్షులు రఘువీరా ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, గోనెగండ్ల మండల అధ్యక్షులు సుంకన్న, నందవరం మండల అధ్యక్షులు గుంటెప్ప, విహెచ్పిఎస్ సీనియర్ నాయకులు ఉరుకుందు, నాగరాజు నర్సింలు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే ముస్లిం మైనార్టీ సంక్షేమం



మెదక్...

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ వివిధ పథకాల ప్రవేశపెట్టిందని హజ్ కమిటీ చైర్మన్ మొహమ్మద్ సలీం, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ అలీ అన్నారు. సోమవారం మెదక్ లోని భారత్ ఫంక్షన్ హాల్ లో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు ముస్లింలను పట్టించుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ప్రవేశపెట్టలేనని పథకాలను బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పేద ముస్లిం సోదరులను ఆదుకునేందుకు షాదీ ముబారక్ , ఇమామ్ లను గౌరవిస్తూ రూ. 5 వేలు వేతనమిస్తున్నారని తిరిగి అధికారంలోకి వస్తే రూ.10 వేలు చేయనున్నట్లు చెప్పారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 100% సబ్సిడీ కింద రుణాలు అందజేసి ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే మెదక్ బి ఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి గారికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఖయుం చందా, పట్టణం మైనారిటీ అధ్యక్షులు కాజా సోహెల్, కార్యదర్శి ఫారోక్, మున్సిపల్ కౌన్సిలర్ సమయుద్దిన్, కోఆప్షన్ ఉమర్ మోహియోద్దీన్, షోషల్ మీడియా కన్వీనర్ జుబేర్ అహ్మద్, %ూఎయిుుం% , అజ్గార్, షహీద్, ఒస్మన్, ముజీబ్, గ్వాస్, సదిక్, మొహమ్మద్, అమెర్,%ఎశీఱఓ%, ఖాదర్, సర్దార్, తదితరుల పాల్గొన్నారు

## హైదర్ నగర్ డివిజన్ లో బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ ప్రచారం...



శేరిలింగంపల్లి, హైదర్ నగర్ఎన్నికల ప్రచారం లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ లో బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ ప్రచారం చేశారు....రాంనరేష్ నగర్ లో మహిళలు మంగళహారతి ఇచ్చి గాంధీ కు స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా అరెకపూడి గాంధీ ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా పలకరించి ఆహ్వానించిన తీరు అయన సాధించబోయే మెజారిటీకి గుర్తుగా కనిపించిందని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ నార్నే శ్రీనివాసు రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మహిళనాయకురాలు విమలదేవి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గెలిపించుటకు ఎమ్మెల్సీ జోరుగా ప్రచారం



జిహెచ్ఎంసి ప్రతినిధి నవంబర్ 21: ఎల్బీనగర్ ఎమ్మెల్యగా బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ లో పాదయాత్ర, ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి లు పాల్గొని నిర్వహించిన ప్రచార కార్యక్రమం విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, మహిళలు,సామ రంగారెడ్డి అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి పాలనను అంతమొందించి ప్రజలు భారతీయ జనతా పార్టీకి అధికారం కట్టబెట్టబోతున్నారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

## కార్తీక మాసంలో కర్ణాటకలోని ఈ శివాలయాలను సందర్శించాల్సిందే...

కార్తీక మాసం సందర్భంగా చాలామంది దేశంలో ప్రసిద్ధిచెందిన శివాలయాలను సందర్శించాలనుకుంటారు. కర్ణాటక రాష్ట్రంలో కూడా ప్రసిద్ధిచెందిన శివాలయాలు చాలానే ఉన్నాయి.వాటిని ఈ కార్తీక మాసంలోనే సందర్శించొచ్చు.

## నోములు భగత్ కుమార్ యాదవ్ కి మద్దతు తెలిపిన YRPS రాష్ట్ర అధ్యక్షుడు చల్ల కోటేష్ యాదవ్



నాగార్జునసాగర్/ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి నోముల భగత్ కుమార్ యాదవ్ కు స్థానిక హాలియా పట్టణ కేంద్రం లో ఎమ్మెల్యే నివాసంలో యాదవ రాజ్యాధికార పోరాట సమితి పూర్తి మద్దతు ప్రకటించి అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా యాదవ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చల్ల కోటేష్ యాదవ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ యాదవ్ ప్రజాప్రతినిధులారా మరియు యాదవ బంధుమిత్రులారా ఆలోచించండి ఆలోచన చేయండి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యాదవ సోదరిని పైన ఉన్నది యాదవ్ సోదరులారా వ్యక్తి ప్రజల ముఖ్యమా జాతి ప్రయోజనాలు ముఖ్యమో ఆలోచన చేయగలరు ధర్మం వైపు ఉంటారా అధర్మం వైపు ఉంటారా రాజ్యాధికారం సాధించాలంటే యాదవుల అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ గారు యాదవులకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుంది అందులో భాగంగానే ఐదుగురికి శాసనసభ్యులు ఒకరికి రాజ్యసభలు మరియు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వడం జరిగింది గత 30 సంవత్సరాలుగా పలు శాఖలు మంత్రిగా పనిచేసిన జానారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు నోముల నర్సింహయ్య గారు మరియు తనయుడు భగత్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగింది అని అన్నారు కొంతమంది విధానాల వలన జాతి అస్తిత్వం దెబ్బతింటుండు అన్నారు ఒకసారి అధికారం జానారెడ్డి గారి చేతిలోకి పోతే మరొక 30 సంవత్సరాలు దూరం కావాల్సి వస్తుంది అన్నారు కాబట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఏకమై నోముల భగత్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం యాదవ సంఘం నాయకులు చేవుగొండి కృష్ణ పంగ లక్ష్మణ్ పిల్లి అభినయ్ ఇస్రాజ్ కోటేష్ రామలింగ నల్లబెట్టి భాస్కర్ పిల్లి వెంకటేష్ బర్రి వెంకట్ పల్లెబొయిన కోటయ్య పంగ శీను మురళి రాము సైదులు బంగారి మలయ్య కోటయ్య దుర్గయ్యా తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా ఐలయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



21-11-2024 ఆత్మకూర్ (యం) మండల పరిధిలో గల పల్లెపాడు గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్ర మంలో భాగంగా సిపిఐ పార్టీ బలపరిచిన ఆలేరు నియోజ కవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని ఇంటింటికి తిరిగి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగిరి యాదగిరి,ఎండి యూసుఫ్, హరిచంద్ర ,సర్పంచి సుబ్బురి వెంకన్న,మాజీ సర్పంచ్ సుగూరి హరిబాబు,సుబ్బూరు వెంకన్న, దాసరి ఎలేందర్,వెంకటేష్, రమేష్,కృష్ణమూర్తి,రామచంద్ర, వెంకటేష్,యాదగిరి,జీడి ముత్తయ్య,పందుల శీను, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉపేందర్,హరిబాబు,స్వామి నగేష్,ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు

## పద్మక్కకు వాడవాడల మంగళహారతులు ఇచ్చి, బొట్టు పెట్టి ఘన స్వాగతం



మెదక్ పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి గారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మక్కకు వాడవాడల మంగళహారతులు ఇచ్చి, బొట్టు పెట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... గడిచిన 10 ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణను ముందంజలో నడిపిస్తున్నారన్నారు. ఎలక్షన్స్ అప్పుడే కాంగ్రెస్ నాయకులకు మెదక్ గుర్తుకు వస్తుంది. వాళ్లకు సరైన బుద్ధి చెప్పాలి అని మెదక్ ప్రజల్ని కోరారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్. మెదక్ జిల్లాలో జిల్లా కేంద్రం ఏర్పాటు, ఎస్పీ ఆఫీసు, మాతా శిశు హాస్పటల్, రైలు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, పేదింటి ఆడబిడ్డ కోసం కళ్యాణ లక్ష్మి, వృద్ధులకు పెద్ద కొడుకు లాగా వృద్ధాప్య పెన్షన్, వితంతువులకు ఒక అన్నగా అండగా ఉంటూ, దివ్యాంగులకు తండ్రిలా సేవ అందిస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్ళీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సింగపురం లో బిఆర్ఎస్ మునిసిపల్, మండల నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం..




శంకర్ పల్లి,/చేవెళ్ల ఎమ్మెల్యే గా కాలే యాదయ్య ను భారీ మెజారిటీ గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు, బుధవారంశంకర్ పల్లి మునిసిపల్ లోని సింగపురం లో బీఆర్ఎస్ మునిసిపల్, మండల నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కూడా చేపట్టలేదని అన్నారు, కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యే గా కాలే యాదయ్య ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటరెడ్డి గారు ,మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు వాసుదేవ్ కన్నా,కౌన్సిలర్లు చంద్రమౌళి, సంతోష్ రాథోడ్ ,గోపాల్ , శ్వేతా పాండురంగారెడ్డి , మాజీ జడ్పీటీసీ విఠలయ్య , మాజీ సర్పంచ్ లచ్చయ్య ,మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డ ,కో ఆప్షన్ సభ్యులు మహమూద్ , వార్డు అధ్యక్షు లు పాండు ,నాయకులు రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డ శ్రీనివాస్రెడ్డి ,విజయ్ , శ్రీనివాస్ ,మణికంఠ , రమేష్ , జనార్ధన్ , మానికిరెడ్డి , చెంగల్ రాంరెడ్డి , తలారి రవీందర్ , బొద్దు అయ్యప్పరెడ్డి , గాజులగూడెం రామిరెడ్డి, అశోక్,సలీం,మధు, జయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆ గవర్నర్లపై కొరడా ఝులిపించిన సుప్రీంకోర్టు!

ప్రతిపక్ష రాష్ట్రాల్లో గవర్నర్ల తీరు మునుపెన్నడూ లేనివిధంగా విమర్శలు ఎదుర్కొంటుంది. వారు అవలంభిస్తోన్న ఘర్షణ దోరణిని యావత్ దేశ ప్రజలు కొంతకాలంగా గమనిస్తున్నారు. చివరకు గవర్నర్ల తీరును నిరసిస్తూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలు ఉన్నత న్యాయస్థానాలకు ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు గవర్నర్ల వ్యవహార శైలిని ఆక్షేపించింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు ఎంతకీ ప్రజాస్వామికం కాకపోడంతో సుప్రీం కోర్టు గట్టిగా కొరడా ఝుళి పించక తప్ప లేదు. దానితో దిగి వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తన వద్ద మూడేళ్ళుగా పెండింగ్‌లో వున్న పది బిల్లులను ఒకేసారి ముఖ్యమంత్రి ఎమ్‌కె స్టాలిన్ ప్రభుత్వానికి తిప్పి పంపా రు. ఎటువంటి అభిప్రాయం వెల్లడించకుండా బిల్లులు వెనక్కి పంపించడం ద్వారా గవర్నర్ ఎక్కడ లేని అసహనాన్ని ప్రదర్శించి రాజ్‌భవన్ కు తగని రీతిలో వ్యవహరించారు. అయితే, తమిళనాడు లోని డీఎంకే ప్రభుత్వం వెనువెంటనే గత శనివారం నాడే శాసన సభను ప్రత్యేకంగా సమావేశపరచి ఆ బిల్లులకు తిరిగి ఆమోదం పొందింది. బిల్లులను శాసన సభ యథాతథంగా తిరిగి ఆమోదించి పంపిన తర్వాత వాటిపై తన సమ్మతి ముద్రను వేసి పంపించకుండా తన వద్ద వుంచుకొనే అధికారం గవర్నర్‌కు లేదని రాజ్యాంగం 200 అధికరణ స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం శాసన సభ ఆమోదంతో తమ వద్దకు వచ్చే బిల్లులను గవర్నర్లు సాధ్యమైనంత త్వరగా ఆమోద ముద్ర వేసి రాష్ట్ర ప్రభుత్వా నికి పంపించాలని సుప్రీం కోర్టు గత ఏప్రిల్‌లో తెలంగాణ



ప్రభుత్వం దాఖలు చేసుకొన్న పిటిషన్‌పై స్పందిస్తూ దృఢంగా అభిప్రాయపడింది. అసెంబ్లీలో పచ్చజెండా ఊపి పంపిన బిల్లులకు ఆమోద ముద్ర వేయవలసిందిగా గవర్నర్‌కు ఆదే శించాలని ఆ పిటిషన్‌లో సుప్రీం కోర్టును తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఇది జరిగిన తర్వాత కూడా తమిళనాడు గవర్నర్ తన వద్ద గల బిల్లులకు విముక్తి ప్రసాదించలేదు. పది బిల్లులను తిప్పి పంపిన ఆయన మరి కొన్ని బిల్లులను ఇంకా తన వద్ద వుంచుకున్నట్టు సమాచారం. రాజ్‌భవన్లు, గవర్నర్లు వున్నది కేంద్రం ఏజెంట్లుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధులుగా పని చేయడానికే కాదు, రాష్ట్రాల్లో పాలన ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగేలా తోడ్పడానికే తప్ప తామే ఆటంకాలు కా వడానికి కాదు కదా! 200 అధికరణ ప్రకారం గవర్నర్లు బిల్లులను ఆమోదించడమో, తిరస్కరించడం లేదా తిప్పి పంపడమో, ప్రత్యేక నేపథ్యంలో వాటిని రాష్ట్రపతికి నివేదించడమో చేయాలి. పెండింగ్ బిల్లులను ఆమోదించి పంపేలా గవర్నర్లను ఆదేశించాల్సిందని తెలంగాణ, తమిళనాడు, కేరళ, పంజాబ్ ప్రభుత్వాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఈ నెల 6న పంజాబ్ ప్రభుత్వ పిటిషన్‌ను విచారిస్తూ తాము ఆ రాష్ట్ర ప్రజలెన్నుకున్న ప్రతినిధులు కాము అనే వాస్తవాన్ని గవర్నర్లు గుర్తించాలని సుప్రీం కోర్టు సూటిగా చెప్పింది. ఎన్నికైన ప్రభుత్వా ల శాసన నిర్మాణ కార్యకలాపాల్లో తమకు పరిమిత అధికారాలే వుంటాయన్న విషయాన్ని వారు గ్రహించాలని చెప్పింది. అంతేకాకుండా ప్రభుత్వాలు తమ శాసన సంబంధమైన అధికారాల విష యంలో న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితిని కల్పించ వద్దని కూడా గవర్నర్లకు సుప్రీం కోర్టు బుద్ధి చెప్పింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ సారథ్యంలోని ముగ్గురు జడ్జీల ధర్మ పీఠం తాజాగా సోమవారం నాడు తమిళనాడు కేసులో విచారణ జరుపుతూ గవర్నర్ రవి తీరుపై తీవ్రంగా వ్యాఖ్యానించింది. 2020 నుంచి బిల్లులను ఆయన తన వద్ద వుంచుకోడం ఆందోళనక ర మైన విషయమని అభిప్రాయపడింది. పంజాబ్ కేసులో తాము నవంబర్ 10న ఆదేశాలు జారీ చేసిన తర్వాతనే తమిళనాడు గవర్నర్‌లో కదలిక వచ్చిందంది. తాము నోటీసు ఇచ్చిన తర్వాతనే తమిళ నాడు గవర్నర్ దారికి వచ్చారని చెప్పింది. మూడేళ్ళుగా ఈయన ఏమి చేస్తున్నట్టు, రాష్ట్ర ప్రభు త్వం సుప్రీం కోర్టును ఆశ్రయించినంత వరకు ఎందుకు క్రియారహితంగా వున్నట్టు అని ప్రశ్నించింది. విచారణను వచ్చే నెల 1కి వాయిదా వేసింది. శాసన సభ ప్రత్యేక సమావేశాన్ని జరిపించి గవర్నర్ పంపిన బిల్లులను తిరిగి ఆమోదింప చేసినట్టు తమిళనాడు ప్రభుత్వం ధర్మాసనానికి తెలియజేసిం ది. గవర్నర్ తమకు రాజకీయ శత్రువుగా వ్యవహరిస్తున్నట్టు తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేసి వుంది. పందెపు సొమ్ముతో ఆన్‌లైన్ జూదం ఆడడానికి సంబంధించిన బిల్లును, వైద్య విద్యలో ప్రవేశానికి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ యోగ్యత పరీక్ష (నీట్) రద్దు బిల్లును ఇంతకు ముందు తమిళనాడు గవర్నర్ తిప్పి పంపగా వాటిని కూడా శాసన సభ పునరామోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు మళ్ళీ పంపింది. ఆ తర్వాత నీట్ బిల్లును గవర్నర్ రవి రాష్ట్రపతికి పంపిం చారు. ఈ బిల్లు విషయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి పత్రాన్ని కూడా సమ ర్పించారు. ఇదంతా చూస్తుంటే కేంద్రంలోని బీజేపీ పాలకులు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టి ఇబ్బందులపాలు చేయడానికి గవర్నర్లను సాధనాలుగా ఉపయోగించుకొంటు న్నారనే వాదనకు బలాన్నిస్తోంది.

# ఎన్నికల కురుక్షేత్రంలో కురువృద్ధులు

హైదరాబాద్, నవంబర్ 21ః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో యువ నాయకులతో పాటు రాజకీయ కురువృద్ధులు సైతం బరిలో దిగుతున్నారు. అందులో 70 నుంచి 79 ఏళ్ల వయసున్న కురు వృద్ధులు ఉండడం గ మనార్హం. ఈ నేపథ్యంలోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. అయితే ఈ ఎన్నికల బరిలో కొత్తవారితో పాటు దశాబ్దాల అనుభవం ఉన్న కురువృద్ధులు తలపడుతున్నారు. ఇప్పటికే పలు పదవుల్లో సేవలందించిన సీనియర్ నేతలు ఈసారి ఎన్నికల్లో కూడా తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ప్రత్యర్థులు యువకులైనా తమ బలమేంటో చూపిస్తామంటూ బరిలో నిల్చున్నారు. అయితే పలు పార్టీల్లో యువ నేతలున్నప్పటికీ వారిపై ఉన్న నమ్మకంతోనో లేదా ఇదే చివరి అవకాశమనో ఆ రాజకీయ కురువృద్ధులకే అవకాశం ఇచ్చాయి. ఆయా ప్రాంతాల్లో తమకున్న కేడర్, రాజకీయ అనుభవం, తాము చేసిన అభివృద్ధే తమ విజయానికి తోడ్పడతాయని ఈ కురువృలు భావిస్తున్నారు. ఈ కురువృద్ధుల్లో 70 ఏళ్ల నుంచి 79 ఏళ్ల వరకు వయసున్న నేతలు ఉన్నారు. ఇందులో నలుగురు బిఆర్ఎస్ నేతలు ఉండగా ఒక బిజెపి నేత, ఓ కాంగ్రెస్ లీడర్ ఉన్నా రు. బిఆర్ఎస్ నుంచి వనమా వెంకటేశ్వర రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డితో పాటు మల్లారెడ్డి కూడా ఈ జాబితాలో ఉన్నారు. అయితే 79 ఏళ్ల వయసుతో వనమా వెంకటేశ్వర రావు అందరికంటే పెద్ద వ్యక్తిగా బరిలో ఉన్నారు. ఆయన కొత్తగూడెం అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలు స్తున్నారు. ఇప్పటికే 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వనమా ఒకసారి మంత్రిగా కూడా పనిచేశారు. ఈసారి తన కొడుకు రాఘవను బరిలోకి దించుతారని అంతా భావించినా అతని మీద ఉన్న కేసులు, ఆరోపణల కారణంగా అధిష్టానం టికెట్ ఇచ్చేందుకు సుముఖత చూపించలేదు. దీంతో మరోసారి వనమాకే అవకాశం ఇచ్చింది.

ఇక, 74 ఏళ్ల తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నుంచి పోటీపడుతున్నారు. ఆయన ఇప్పటికే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మూడు సార్లు మంత్రిగా కూడా చేశారు. 2019 నుంచి స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే పోచారం కూడా ఈసారి తన వారసుడిని బరిలోకి దించాలని భావించినా కెసిఆర్ మాత్రం పోచారం వైపే మొగ్గు చూపారు. దీంతో పోచారం మరోసారి బాన్సువాడ నుంచే పోటీకి దిగుతున్నారు. ఇక గులాబీ పార్టీలో మరో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వయసు 74 ఏళ్లు. 2014లో బిఎస్పీ తరుపున గెలిచిన ఆయన తరువాత అధికార పార్టీలో చే రారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం ఆయన బిఆర్ఎస్ నుంచి నిర్మల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

కాగా, నవ యువకుడిలా నిత్యం మీడియలో హల్ చల్ చేసే మంత్రి మల్లారెడ్డి 70 ఏళ్ల వయసులో మరోసారి బరిలోకి దిగుతున్నారు. 2014లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో టిడిపి తరపున గెలిచిన ఏకైక ఎంపి మల్లారెడ్డి. అయితే 2016లో బిఆర్ఎస్‌లో చేరిన మల్లారెడ్డి 2018లో మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి కూడా చేపట్టారు. ఇక ఇప్పుడు మేడ్చల్ నుంచి బరిలో నిలుస్తు న్నారు.

అలాగే, మరో వృద్ధ నేత మర్రి శశిధర్ రెడ్డి మాజీ సిఎం మర్రి చెన్నారెడ్డి వారసుడిగా రాజకీయా ల్లోకి వచ్చి కాంగ్రెస్ తరపున 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 74 ఏళ్ల శశిధర్ రెడ్డి




కొంతకాలం క్రితం బిజెపిలో చేరారు. అయితే ఆయన వయసురీత్యా ఈసారి తన కుమారుడిని బరిలో దించుతున్నారని వార్తలు వచ్చాయి. కానీ, ఈసారి కూడా శశిధర్ రెడ్డి సనత్ నగర్ నియోజకవర్గం నుంచి పోటీకి దిగు తున్నారు. ఇక సూర్యాపేట రాజకీయ కురువృద్ధుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి 71 ఏళ్ల వయసులో సూర్యాపేట నుంచి బరిలో దిగుతున్నారు. దామోదర్ రెడ్డి గతంలో తుంగతుర్తి, సూర్యాపేట నియో జకవర్గాల నుంచి ఏకంగా 5 సార్లు గెలిచారు. 2 సార్లు మంత్రి అయ్యారు. దామోదర్ రెడ్డి తన కుమా రుడిని కూడా రాజకీయాల్లోకి తీసుకు వచ్చినా తానే పోటీలో దిగుతున్నారు. అయితే సూర్యాపేట టికెట్ కోసం పటేల్ రమేష్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా అధిష్టానం మాత్రం దామోదర్ రెడ్డికే టికెట్ ఇవ్వటం గమనార్హం. ఈ కురువృద్ధులు పోటీ అయితే చేస్తున్నారు..కానీ వారిలో ఎందరు విజయతీరాలను చేరుకుంటారో చూడాల్సి వుంది.

# ఆశల పల్లకిలో కాంగ్రెస్.. !

హైదరాబాద్, నవంబర్ 21 ఈ సారి తెలంగాణా అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ చాలా ఆశలు పెట్టుకుంది. కొద్ది నెలల క్రితం వరకు స్తబ్ధంగా ఉన్న ఆ పార్టీ ఊహించని రీతిలో పుంజుకుంది. ఎదురులేదనుకున్న బీఆర్ఎస్‌తో ఇప్పుడు నువ్వా నేనా అన్నట్టుగా పోటీ ఇస్తోంది. ప్రజాకర్షణమ్యాని ఫెస్టోతో ఇక గెలుపు తమదే అన్న రీతిలో ప్రచారం నిర్వహిస్తోంది. దీంతో, ఇప్పుడు ఎన్నికలు జరు గుతున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లతోపాటు తెలంగాణాలో కూడా విజయం సాధిస్తే 'ఇండి యా' కూటమిలో తన నాయకత్వానికి గౌరవం పెరుగుతుందనీ, ఆత్మవిశ్వాసంతో పార్లమెంట్ ఎన్నికలను ఎదుర్కోవచ్చనీ ఆ పార్టీ వ్యూహం. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ గెలుపుపై ఎవరికీ పెద్దగా అనుమా నాల్లేవు. మధ్యప్రదేశ్‌లో కూడా సులభంగానే గెలుస్తామనే ధీమా ఆ పార్టీలో కనబడింది. పోలింగ్ సరళిని పరిశీలించిన తర్వాత కాంగ్రెస్ భారీ విజయాన్ని నమోదు చేయ వచ్చని పరిశీలకులు కూడా అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్ పరిస్థితి ఇట్లా ఉంటే ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయమున్న రాజస్థాన్‌లో కాంగ్రెస్ గెలుపు అనుమానమే అంటున్నారు. అయితే అక్కడా కాంగ్రెస్ గ్యారంటీలు విజయం అందిస్తాయని సీఎం గెహ్లాట్ పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఒక వేళ రాజస్థాన్‌ను కోల్పోతే ఆ లోటును తెలంగాణతో భర్తీ చేసుకోవాలని కాంగ్రెస్ బావిస్తోంది. కర్ణాటక ఎన్నికలు, బండి సంజయ్‌ను నాయకత్వం నుంచి తప్పించడం జరిగిన తర్వాత బీజేపీ బలహీనప డినట్టు కనిపించడం కూడా కాంగ్రెస్ ఆశలకు ఊపిరిపోసింది. ఇప్పటికే పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌పై సహజంగానే వ్యతిరేకత ఉంటుందనీ, అది తమకు కలిసివస్తుందనీ కూడా కాంగ్రెస్ అం చనా వేసుకున్నది.

ఈ ప్రభుత్వ వ్యతిరేకత మీదనే ఆధారపడకుండా ఒక భారీ ఎన్నికల మేనిఫెస్టోను కూడా ప్రకటించింది. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆరు గ్యారెంటీలను, ఐదు డిక్లరేషన్‌లను, రెండు లక్షల ఉద్యోగాలను, ఇంకా అనేక హామీలను ప్రకటించిం ది. మరి వీటికి డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది? కాంగ్రెస్ లెక్కల ప్రకారం గడిచిన రెండు సంవత్స రాల్లో రాష్ట్ర ఆదాయ , వ్యయాలు దాదాపు సమానంగా ఉన్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు అ య్యే వ్యయాన్ని లెక్కేస్తే అదనంగా ఏటా 60 నుంచి 70 వేల కోట్లు అవసర మవుతాయి. వీటికి తోడు రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తే అదే 38 వేల కోట్లు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున పది లక్షల ఇళ్లు కేటాయిస్తే 50 వేల కోట్లవుతుంది. ఇలా ఒకసారి పెట్టే ఖర్చు ఈ రెండు పద్దులకే 88 వేల కోట్లు. అయితే ఈ రెండు హామీలను దశల వారిగా నెరవేర్చే అవకాశం ఉంది. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వ వ్యతిరేక ఓటు అధికంగా కాంగ్రెస్ వైపు ఉంటేనే హస్తం విజయం సాధ్యమవుతుంది. ఇప్పటి వరకు కొన్ని నియోజకవర్గాలు మినహాయిస్తే బీజేపీ ఓటింగ్ ఎక్కడా ఐదు శాతం మించే అవకాశం లేదు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లనే పొందిన కాషాయ పార్టీ ఇప్పుడు డబుల్ డిజిట్ ఓటింగ్ శాతాన్ని నమోదు చేసుకోవచ్చని సర్వేలు చెబుతున్నాయి

. ముఖ్యంగా నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రభుత్వ వ్యతిరే కతకు తోడు ఈ సారి మైనార్టీ ఓటర్లు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టుగాకనిపిస్తోంది. ఈ రెండు అంశాలు కాంగ్రెస్‌కు లాభం చేకూర్చేవే. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న యువ ఓటర్లు వృద్ధ ఓటర్లను తీవ్రం గా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇక సోషల్ మీడియాలో కూడా కాంగ్రెస్ ప్రచార జోరును ఈ యువత విజయవంగా ముందుకు తీసుకువెళుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ నడుస్తోందనే బావన కల్పిస్తున్నాయి. చూడాలి ఫలితం ఎలా ఉంటుందో!

# కేసీఆర్ కామారెడ్డి పారిపోయింది అందుకే : భట్టి విక్రమార్క

మధిర : ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కౌంటర్? ఇచ్చారు. కేసీఆర్ మధిర సభ పూర్తవగానే మీడియాతో మాట్లాడిన భట్టి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో 78 సీట్లకు పైబడి కాంగ్రెస్ అభ్యర్థులు గెలవబోతున్నారన్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ కావాలా?, కరెంట్ కావాలా? అని మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ ఉన్నందువల్లే కరెంట్ ఉందన్నారు. 2014 కంటే ముందు అనేక ప్రాజెక్టులను కాంగ్రెస్ డిజైన్ చేసిందని భట్టి తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో సోనియా గాంధీ తెలంగాణకు నాలుగు శాతం ఎక్స్‌ట్రా పవర్ కేటాయించారని గుర్తు చేశారు. రాయి ఏదో రత్నం ఏదో తెలంగాణ ప్రజలకు తెలుసని, ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ను



బండకేసి బాధడానికి తెలంగాణ ప్రజలు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. గెలవలేననే భయంతోనే కేసీఆర్ గజ్వేల్ వదిలి కామారెడ్డి దాకా పారిపోయాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌లాగా తాను ఫామ్‌హౌజ్‌లో పడుకోలేదని, రాష్ట్ర ప్రజల తరపున పోరాడుతూనే మధిర నియోజకవర్గ సమస్యలపై గళమెత్తానన్నారు. ప్రజలు పడుతున్న బాధలు రాష్ట్రం అంతా పాదయాత్ర చేసి చూశానని చెప్పారు. ఆ సమస్యల పరిష్కారం కోసమే ఆరు గ్యారెంటీలు పెట్టామన్నారు. భట్టి విక్రమార్కను ఎవరూ ఏం చేయలేరని చెప్పారు. మధిర ప్రజలను ఎవరూ కొనలేరన్నారు.

పెన్షన్లు ఇచ్చేది, ఇళ్లు కట్టించేది, ప్రాజెక్టులు కట్టేది, అట్టడుగు వర్గాలను పైకి తెచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి ఎవరనేది హై కమాండ్ నిర్ణయిస్తుందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏటీఎమ్‌లా మారిందని అమిత్ షా చెప్పారన్నారు. కేసీఆర్ అవినీతి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గాడిదలు కాస్తుందా అని భట్టి ప్రశ్నించారు.

# దళితవర్గం భట్టికి ఓటు వేయొద్దు : సిఎం కెసిఆర్

మధిర,నవంబర్21 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీకి 20 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు. ఇవాళ కాంగ్రెసోళ్లు కొత్త డ్రామా మొదలు పెట్టింద్రు. కాంగ్రెస్‌లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారు.

వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్ల గదే 20 సీట్లు. 20 లోపే ఇంకా. ఇవాళ మధిర పర్యటనతో 70 నియోజకవర్గంలో మాట్లాడుతున్నా. నేను ఇంకా 30 నియోజకవర్గాలు వెళ్లాల్సి ఉంది. అయింతా 30 పోతే ఇంకా ఊడ్సుకపోతది కాంగ్రెస్. నేను ఎట్లేట్ల పోతనో.. అట్ల ఊడ్సుకోని పోతున్నది కాంగ్రెస్. ఏం లేదు అంత వట్టిదే డంబాచారం. చాలా బ్రహ్మాండంగా పాత మెజార్టీ కంటే రెండు సీట్లు పెంచుకొని బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. మీరు




కమల్ రాజ్‌ను గెలిపిస్తే లాభం జరగుదది కానీ.. ఈ భట్టి విక్రమార్కతో వచ్చేది ఏంది పోయేది ఏంది..? వట్టిగనే మిమ్మల్ని మాయమశ్చీంద్ర చేసి, నాకు ముఖ్యమంత్రి అని చెబుతుండు. ఆ పార్టీ గెలిస్తే కదా ముఖ్యమంత్రి. అదంతా అయ్యే పనికాదు. దళితవర్గం ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు వేయొద్దు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు.

# ఎన్నికలంటే పండుగ కాదు... ఐదేళ్ల భవిష్యత్

సిద్దిపేట,నవంబర్21: ఎన్నికలు అంటే మూడు రోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్, మన అభివృద్ధి. సీఎం కేసీఆర్ సీఎం అయ్యాక హుస్నాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది. గతంలో ఎంతో మంది వచ్చి వెళ్లారు. నీళ్ళు ఇవ్వలేదు, రోడ్లు ఇవ్వలేదు. అన్ని రంగాల్లో నేడు హుస్నాబాద్ అభివృద్ధి చెందుతున్నదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ రోడ్ షోలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ వల్ల కాళేశ్వరం అయ్యింది. శనిగరం ద్వారా నీళ్లు వస్తున్నాయి. అన్ని గ్రామాలకు మహిళా భవనాలు పూర్తి చేశామన్నారు. కరోనా వచ్చిన నాడు ఎవరు రాలేదు. కాంగ్రెస్ వాళ్లు ఎక్కడ ఉన్నరని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి కర్ణాటకలో మోసం చేశారు. వాళ్ల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే కైలాసం ఆటలో పాము మింగినట్టే. ఆరు గ్యారెంటీలు ఏమో గానీ, ఆరు నెలలకు ఒక్కరూ సీఎం అవుతారన్నారు. పొన్నం ప్రభాకర్ పెద్ద పెద్ద పోస్టర్లు వేశారు. వాళ్ల దాంట్లో ఉన్న దానికంటే మన మేనిఫెస్టో ఎంతో



మంచిదన్నారు. బీజేపీ వాళ్లు కరెంట్‌కు మీటర్లు అంటే, కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ అంటున్నారు. విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్ ను, విరామం లేకుండా గెలిపించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. కాంగ్రెస్ నమ్మితే కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్టేనని, ఎమ్మెల్యేగా సతీష్ ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.




# లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్‌మార్కెట్లు




దేశీయ స్టాక్‌మార్కెట్లు మంగళవారం ప్రారంభం నుంచి ముగింపు వరకు లాభాల్లో కదలాడాయి. నిఫ్టీ 89 పాయింట్లు లాభపడి 19,783 వద్దకు చేరింది. సెన్సెక్స్ 275 పాయింట్లు పుంజుకుని 65,930 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టైటాన్, టాటాస్టీల్, సన్‌ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ లాభాల్లో ట్రేడయ్యాయి. ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, మారుతిసుజుకీ, ఎస్‌బీఐ, ఎల్ అండ్ టీ, టీసీఎస్, పవర్‌గ్రిడ్, ఐటీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌యూఎల్ కంపెనీ షేర్లు నష్టపోయాయి.

కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఆటో, బ్యాంకింగ్, రియాల్టీ స్టాక్‌లకు సంబంధించిన సూచీల్లో ర్యాలీ కనిపించింది. ప్రధానంగా స్టీల్ స్టాక్‌ల మంచి లాభాల్లో ముగిశాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ స్టాక్‌లు స్వల్ప నష్టాల్లో కదలాడాయి. మరోవైపు మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో మంచి ర్యాలీ కనిపించింది. బ్యాంకింగ్, ఎన్‌బీఎఫ్‌సీ స్టాక్‌లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ట్రేడర్లు, మదుపరులు రేపు రాబోతున్న ఫెడ్ మినట్స్ మీటింగ్ సమావేశం సారాంశం కోసం వేచిచూస్తున్నట్లు సమాచారం.

(%ణఱంఎశ్రీఖఱఎవతీ%: మార్కెట్ గురించి సాక్షి వెబ్ సైట్లో నిపుణులు వెల్లడించే అభిప్రాయాలు వారి పరిశీలన, అంచనాలను బట్టి ఉంటాయి. ఇన్వెస్టర్లకు ఇది కేవలం విషయ అవగాహన మాత్రమే తప్ప.. వారు పెట్టే పెట్టుబడులకు సాక్షి మీడియా గ్రూపు ఎలాంటి హామీ ఇవ్వదు)


# అమెజాన్ సంచలన నిర్ణయం

## - టెకీలకు పండగే..

ప్రపంచంలోని చాలా దేశాలు 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' వైపు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏఐ టెక్నాలజీకి డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని 'అమెజాన్' సంస్థ ఇటీవల ఓ సంచలన నిర్ణయం తీసుకుంది.

దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఆదరణ పెరుగుతున్న సమయంలో ఈ విభాగంలో ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వడానికి అమెజాన్ సన్నద్ధమైంది. ఏఐ రెడీ (%ూ× =ఘుఎఎ%) ప్రోగ్రామ్ పేరుతో సంస్థ 2025 నాటికి సుమారు 20 లక్షల మందికి దీనిపైన ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది.




### ఎనిమిది కోర్సులతో..

ఏఐ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, డెవలప్‌మెంట్ వంటి దాదాపు ఎనిమిది కోర్సులతో ఏఐ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అమెజాన్ ఆఫర్ చేస్తోంది. రాబోయే రోజుల్లో మంచి నైపుణ్యం కలిగిన ఉద్యోగులను సిద్ధం చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడానికి సంకల్పించింది.

ఇప్పటికే సుమారు రెండు కోట్ల కంటే ఎక్కువ మంది ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ స్కిల్స్‌లో ట్రైనింగ్ పొందినట్లు అమెజాన్ వెల్లడించింది. కాగా, ఇప్పుడు ఏఐ రెడీ ప్రోగ్రామ్ ద్వారా 20 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేస్తోంది. కేవలం యువతను మాత్రమే కాకుండా సీనియర్లకు కూడా దృష్టిలో ఉంచుకుని అమెజాన్ ఈ కొత్త ప్రోగ్రామ్ లాంచ్ చేసింది.

### వీరికే డిమాండ్

ఏఐ వల్ల ఉద్యోగులకు ముప్పు వాటిల్లుతుందని ఓ వైపు కొందరు చెబుతుంటే.. మరి కొందరు ఏఐ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తాయని వాదిస్తున్నారు. అయితే ప్రస్తుతం చాలా కంపెనీలు ఏఐ గురించి తెలిసిన వారి కోసం వెతుకుతోంది. ఈ విభాగంలో నైపుణ్యం కలిగిన వారికి పెద్ద మొత్తంలో శాలరీలు ఇవ్వడానికి కూడా ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. సుమారు 73 శాతం కంపెనీలు ఏఐ నైపుణ్యాలు తెలిసిన వారికి జాబ్స్ ఇవ్వడానికి ఎక్కువ ప్రాధాన్యం అందిస్తోంది. నిజానికి ప్రతి నలుగురు కంపెనీ యజమానుల్లో ముగ్గురు ఏఐలో శిక్షణ ఉన్న వారి కోసం సర్చ్ చేస్తున్నట్లు సమాచారం. రానున్న రోజుల్లో ఈ విభాగంలో మరింత ఉద్యోగావకాలు పెరిగే అవకాశం ఉన్నట్లు ప్రస్తుతం పరిస్థితులు స్పష్టంగా చెబుతున్నాయి.

# ఇకపై భారత జట్టుకు సంజూ శాంసన్ ఆడడం కష్టమేనా?




సంజూ శాంసన్‌ని ఎందుకు ఎంపిక చేయలేదు, ఆ ఆటగాడు చేసిన తప్పేంటి, సంజు శాంసన్‌కి ఎందుకు ఇంత అన్యాయం? టీమ్ ఇండియాను ఎప్పుడు ప్రకటించినా, ఇలాంటి ప్రశ్నలే అభిమానుల నుంచి వినిపిస్తున్నాయి. అయినా, బీసీసీఐ సెలెక్టర్లు మాత్రం మరోసారి ఈ కేరళ ఆటగాడిపై దయ చూపలేదు. దీంతో మరోసారి సోషల్ మీడియాలో, క్రికెట్ అభిమానులు బీసీసీఐపై విమర్శలు చేస్తున్నారు. సోమవారం, ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల %ు%20 సిరీస్‌కు టీమిండియా జట్టును ప్రకటించింది. ఈ 15 మంది సభ్యుల జట్టులో సంజూ శాంసన్‌ను చేర్చలేదు. సంజూ శాంసన్ పేరు కనిపించకపోవడంతో అభిమానులు మరోసారి భారత సెలెక్టర్లపై ప్రశ్నలు లేవనెత్తారు.

అయితే, ఈసారి సంజూ శాంసన్‌ను ఔట్ చేయడం అనే ప్రశ్న కాస్త విచిత్రంగా ఉంది. దీనికి సమాధానం కూడా చాలా సులభం. సంజూ శాంసన్‌కు భారత %ు%20 జట్టులో ఎందుకు చోటు దక్కలేదో ఇప్పుడు చూద్దాం. సెలెక్టర్లు ఈ ఆటగాడిపై విశ్వాసం కోల్పోయే అవకాశం ఉంది. ఇది మీకు కొంచెం కఠినంగా అనిపించవచ్చు. కానీ, దీనికి గల కారణాలను కచ్చితంగా తెలుసుకోవాలి. సంజూ శాంసన్‌ను టీ20 జట్టులో ఎంపిక చేయకపోవడానికి అతని ఫామ్ కారణం. ఈ ఆటగాడు గత రెండు టీ20 సిరీస్‌లలో టీమ్ ఇండియాలో భాగమయ్యాడు. వెస్టిండీస్‌లో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో పాల్గొన్న సంజూ ఐర్లాండ్‌లో ఆడిన రెండు టీ20 మ్యాచ్‌ల్లో కూడా అవకాశం పొందాడు. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఘోరంగా విఫలమయ్యాడు. వెస్టిండీస్ టీ20 సిరీస్‌లో సంజూ 32 పరుగులు మాత్రమే చేశాడు. ఇది మాత్రమే కాదు, అతను ఐర్లాండ్‌తో ఆడిన 2 మ్యాచ్‌ల్లో 41 పరుగులు చేశాడు. అతని టాప్ స్కోరు 27 పరుగులు. ఒకటి లేదా రెండు సిరీస్‌ల నుంచి ఆటగాడిని వదులుకోవడం సరికాదని, అయితే శాంసన్ అతని %ు%20 కెరీర్‌లో మొత్తం 24 %ు%20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో అతని బ్యాటింగ్ సగటు 20 కంటే తక్కువగా ఉంది. ఇప్పుడు ఆలోచించండి, ఒక ఆటగాడు బ్యాట్‌తో ఘోరంగా విఫలమైతే, సెలెక్టర్లు అతనిని జట్టులో ఎందుకు ఎంపిక చేస్తారు? అని మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సంజూ శాంసన్‌ను దూరంగా ఉంచడానికి ఒక కారణం ఏమిటంటే, టీమ్ ఇండియాకు ఎంపికల కొరత లేకపోవడం. టీమ్ ఇండియాకు చాలా ఎంపికలు ఉన్నాయి. ఇందులో తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేష్ శర్మ ఉన్నారు. తిలక్ వర్మ గురించి మాట్లాడితే, మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, అతను బౌలింగ్ కూడా చేయగలడు. మ్యాచ్ ఫినిషర్‌గా రింకూ సింగ్ వేగంగా దూసుకుపోతున్నాడు. జితేష్ శర్మ తన దూకుడు బ్యాటింగ్, వికెట్ కీపింగ్ నైపుణ్యంతో సెలెక్టర్లను కూడా ఆకట్టుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో సెలక్టర్లు సంజూ శాంసన్‌ని పక్కన పెట్టారని తెలుస్తోంది. టీమ్ ఇండియాలో పునరాగమనం చేసేందుకు సంజూ శాంసన్‌కు మంచి అవకాశం లభించింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అతను 6 మ్యాచ్‌లు ఆడాడు. అయితే అక్కడ కూడా అతని బ్యాట్ పనిచేయలేదు. శాంసన్ 27.60 సగటుతో 138 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఒకవేళ సంజూ ఈ టోర్నీలో మెరుగ్గా రాణించి ఉంటే జట్టులోకి ఎంపికయ్యేవాడని అంతా భావిస్తున్నారు.



# డిసెంబర్ 2 నుంచి ప్రో కబడ్డీ లీగ్

ప్రొ కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్రారంభానికి ఇంకా రెండు వారాలు కూడా లేదు. ఈ కబడ్డీ టోర్నీ డిసెంబర్ 2న ప్రారంభం కానుంది. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని 'ది ఎరీనా బై ట్రాన్స్‌స్టాడియా'లో జరగనుంది. ఈ సీజన్‌లో లీగ్ దశలో 12 జట్ల మధ్య మొత్తం 132 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పోటీ డిసెంబర్ 2 నుంచి ప్రారంభమై వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 వరకు కొనసాగుతుంది. అంటే మూడు నెలల పాటు కబడ్డీ కూతలతో దేశం మార్మోగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ 12 నగరాల్లో జరగనున్నాయి. అన్ని బృందాలు ఒక్కో నగరంలో తలో 6 రోజుల పాటు ఉంటాయి. మొదటి 6 రోజులు అహ్మదాబాద్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. ఆపై బెంగళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఆపై ఢిల్లీ, కోల్‌కతాలో గేమ్‌లు కొనసాగనున్నాయి. లీగ్ మ్యాచ్‌ల అనంతరం ప్లేఆఫ్‌లు, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని, షెడ్యూల్‌ను తర్వాత వెల్లడిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈసారి ఒక రోజులో రెండు మ్యాచ్‌లకు మించి ఆడకూడదు. రెండు మ్యాచ్‌లు జరగాల్సిన రోజు మొదటి మ్యాచ్ రాత్రి 8 గంటలకు, రెండో మ్యాచ్ రాత్రి 9 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతి ఆరు రోజుల తర్వాత విశ్రాంతి రోజు ఉంటుంది. అన్ని జట్లు ఒక నగరం నుంచి మరొక నగరానికి మారడమే దీనికి కారణం. కబడ్డీ ప్రేమికులు ఈ మ్యాచ్‌లను స్టేడియానికి వెళ్లి చూడటమే కాకుండా ఇంట్లో టీవీలోనూ, యాప్‌లో ప్రత్యక్షంగా వీక్షించగలరు. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో ప్రో కబడ్డీ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అదే సమయంలో, డిస్నీ ం హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుంది.

# పాకిస్తాన్ బౌలింగ్ కోచ్? లుగా ఉమర్ గుల్, సయీద్ అజ్మల్ నియామకం





పాకిస్తాన్ మెన్స్ క్రికెట్ జట్టుకు నాయకత్వం వహించేందుకు పాకిస్తాన్ తమ మాజీ బౌలింగ్ స్టార్లలో ఇద్దరిని నియమించింది. ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా ఉమర్ గుల్, స్పిన్ బౌలింగ్ కోచ్ గా సయీద్ అజ్మల్‌ను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నియమించింది. వీరిద్దరు ఆస్ట్రేలియా పర్యటన నుండి జట్టు మేనేజ్‌మెంట్‌లో చేరతారని వెల్లడించింది. ఇండియాలో జరిగిన వన్డే ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ పేలవ ప్రదర్శన చూపించిన సంగతి తెలిసిందే. లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ క్రమంలో జట్టులో కీలక మార్పులు జరిగాయి. ఇదిలా ఉంటే.. వరల్డ్ కప్ వరకు కెప్టెన్ గా ఉన్న బాబర్ ఆజం కూడా.. అన్ని ఫార్మాట్ల నుంచి కెప్టెన్‌గా వైదొలిగాడు. అతని స్థానంలో షాన్ మసూద్ టెస్ట్ కెప్టెన్‌గా.. షాహీన్ షా అఫ్రిది టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు మాజీ ఆల్ రౌండర్ మహ్మద్ హఫీజ్ జట్టు క్రికెట్ డైరెక్టర్‌గా నియమితుడయ్యాడు. అంతేకాకుండా.. ఇంజమామ్-ఉల్-హక్ వివాదాస్పద ఆరోపణలపై చీఫ్ సెలక్టర్?గా పదవీవిరమణ చేశాడు. దీంతో మాజీ పేసర్ వాహబ్ రియాజ్ చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాడు. కాగా.. కొత్తగా ఎంపికైన బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్ రెండోసారి పాకిస్తాన్ జట్టుకు కోచ్ గా నిర్వర్తిస్తున్నాడు. ఇంతకుముందు టీ20 ప్రపంచ కప్ 2021లో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా పనిచేశాడు. ఈ సందర్భంగా గుల్ మాట్లాడుతూ.. "పాకిస్తాన్ జట్టు బౌలింగ్ కోచ్‌గా చేరినందుకు నేను సంతోషిస్తున్నాను. పిసిబి మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ జాకా అష్రఫ్ ద్వారా పాకిస్తాన్ క్రికెట్‌కు సహకరించే అవకాశం లభించినందుకు గౌరవంగా భావిస్తున్నాను. పురుషుల జట్టుతో గతంలో పనిచేసిన అనుభవం ఉన్నందున, నా బౌలింగ్ నైపుణ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చే లక్ష్యంతో కోచింగ్ నైపుణ్యం నేర్పిస్తానని" గుల్ చెప్పాడు.

# త్రిషకు మెగాస్టార్ చిరంజీవి మద్దతు

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిషపై తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశ మవుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ విషయంలో తమిళ,
టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు లోకేశ్ కనగరాజ్, నటి మాళవికా మోహనన్, గాయని చిన్మయి, టాలీవుడ్ హీరో నితిన్ సహా పలువురు స్టార్స్ త్రిషకు మద్దతు పలికారు. ఈ కాంట్రవర్సీపై తాజాగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. మన్సూర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు చిరు ఓ ట్వీట్ చేశారు. 'త్రిష గురించి నటుడు మన్సూర్ అలీఖాన్ చేసిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి.
ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఒక ఆర్టిస్ట్‌కు మాత్రమే కాదు ఏ స్త్రీని అనడానికి అయినా అసహ్యంగా ఉన్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలి. వక్రబుద్ధితో ఇలాంటివి మాట్లాడుతున్నారు. త్రిషకు మాత్రమే కాదు ఇలాంటి అనుభవం ఏ అమ్మాయికి వచ్చినా నేను అండగా, సపోర్ట్‌గా నిలబడతాను' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ చిరు ట్వీట్ వైరల్ అవుతోంది.






# షారూక్ ఖాన్ ఫ్యాన్స్‌కే పండుగే

బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డంకీ. రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఢిల్లీ బ్యూటీ తాప్సీ పన్ను ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే 1 ఫస్ట్ వీడియో, ఇంట్రెస్టింగ్ పోస్టర్లు ప్రతీ ఒక్కరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటున్నాయి. తమ కోరికలు, కలలను తీర్చుకోవాలనుకునే ప్రయత్నం చేసే సామాన్య వ్యక్తుల స్నేహం, ప్రేమ, రిలేషన్‌షిప్ లాంటి అంశాల చుట్టూ సాగే కథ అంటూ ఇప్పటికే సినిమా ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చాడు బాద్ షా. మేకర్స్ ఇక అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డంకీ ఫస్ట్ సింగిల్‌ను లాంఛ్ చేసేందుకు రెడీ అవుతున్నారు.
డంకీ నుంచి ఆబీనిఎతి ఆతీనీజూ 2 రూపంలో సాంగ్‌ను రేపు విడుదల చేయనున్నారు మేకర్స్. రొమాంటిక్ ట్రాక్‌తో ఫన్ మెలోడీగా ఈ పాట ఉండబోతుందట. రాజ్‌కుమార్ హిరానీ ఫిలిమ్స్, రెడ్ ఛిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, జియో స్టూడియో బ్యానర్లపై రాజ్‌కుమార్ హిరానీ, గౌరీఖాన్ సంయుక్తంగా డంకీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డంకీ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లల్లో విడుదల కానుంది. ప్రభాస్ నటిస్తోన్న సలార్ కూడా ఇదే రోజు విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు ఎలా ఉండబోతుందోనని ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు సినీ జనాలు. డంకీలో బొమన్ ఇరానీ, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనిల్ గ్రోవర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అభిజాత్ జోషి, రాజ్‌కుమార్ హిరానీ, కనికా ధిల్లాన్ కథనందిస్తున్నారు.

# ఆ వార్తలో ఎలాంటి వాస్తవం లేదు

## – మమ్ముటి



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి. ఈ స్టార్ హీరో నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి . మలయాళ లాంగ్వేజ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జ్యోతిక ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఏవనీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నవంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో మమ్ముట్టి అండ్ జ్యోతిక టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఫుల్ బిజీగా ఉంది మమ్ముట్టి టీం. ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ విషయం చెప్పాడు మమ్ముట్టి. లోకేశ్‌కనగరాజ్–రజినీకాంత్ సినిమా కోసం మీకు కాల్ వచ్చిందని విన్నాం.. ఇది నిజమేనా..? అని అడిగాడు యాంకర్. దీనిపై మమ్ముట్టి స్పందిస్తూ.. అవును నేను విన్నా. ఈ వార్తలో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీ ఇచ్చాడు. మమ్ముట్టి ఒఅజ (లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్) లో కనిపిస్తారా..? అని ప్రశ్నించగా.. నాకు మలయాళం సినిమా సరిపోదా..? వాళ్లు (లోకేశ్‌కనగరాజ్–రజినీకాంత్ టీం) కాల్ చేయనీయండి.. అప్పుడు ఆలోచిద్దామంటూ చెప్పుకొచ్చాడు మమ్ముట్టి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.
మమ్ముట్టి ఈ ఏడాది పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఏజెంట్ తో తెలుగు ప్రేక్షకులను పలుకరించాడు మమ్ముట్టి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫెయిల్యూర్ టాక్ తెచ్చుకుంది. మమ్ముట్టి ప్రస్తుతం హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో రాహుల్ శశీంద్రన్ డైరెక్షన్‌లో భ్రమయుగం చిత్రంలో నటిస్తున్నాడు. దీంతోపాటు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూక లో కూడా నటిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. మరోవైపు మహి వీ రాఘవ్ డైరెక్షన్‌లో యాత్ర సీక్వెల్ యాత్ర 2లో కూడా నటిస్తుండగా.. షూటింగ్ కొనసాగుతోంది.




# మేము ఎంతో కష్టపడ్డాం

'అందరికీ నచ్చే సినిమా చేయడానికి మేమంతా ఎంతో కష్టపడ్డాం. ట్రైలర్ మాదిరిగానే సినిమా కూడా అందరినీ మెప్పిస్తుందని నా నమ్మకం' అన్నారు పంజా వైష్ణవ్ తేజ్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఆదికేశవ'. శ్రీలీల కథానాయిక.
శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఎస్.నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైష్ణవ్‌తేజ్ మాట్లాడారు. యాక్షన్, ఎమోషన్స్, కామెడీ అన్నీ ఉన్న సినిమా ఇదని, ఈ ఏడాది విడుదలైన వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి సినిమాల తర్వాత వస్తున్న పర్‌ఫెక్ట్ మాస్ సినిమా ఇదని, ఈ నెల 24న గ్రాండ్‌గా చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాత నాగవంశీ అన్నారు. రాధిక, జోజు జార్జ్, అపర్ణాదాస్, సుదర్శన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవి ప్రకాశ్‌కుమార్. కెమెరా: డడ్లీ, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.

# గ్లామర్ డోస్ పెంచిన నేహా శర్మ

నెట్టింట ఎప్పటికప్పుడు గ్లామర్ డోస్ పెంచేస్తూ.. కుర్రకారుకు నిద్రపట్టకుండా చేసే భామలకు ఇండస్ట్రీలో కొదవేమీ లేదు. ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బీహారీ బ్యూటీ నేహా శర్మ. రామ్ చరణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. ఎంట్రీతోనే తన అందాలతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న మంచి బ్రేక్ అందుకున్న ఈ భామ వరుణ్ సందేశ్ 'కుర్రాడు' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత తెలుగు సినిమాలకు దూరమైపోయింది. అయితే తన ఫాలోవర్లు, టాలీవుడ్ మూవీ లవర్స్‌ను నిరాశపర్చకుండా సోషల్ మీడియా ద్వారా పలుకరిస్తూ ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈ భామ నేడు పుట్టినరోజు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా అభిమానులు, ఫాలోవర్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బర్త్ డే సందర్భంగా నేహా శర్మ బ్లూ బీచ్ వేర్‌లో తీసుకున్న సెల్ఫీ వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఎప్పుడూ ఏదో ఒక హాట్ వీడియోతో నెటిజన్లను ఇంప్రెస్ చేస్తూనే ఉంటుంది నేహా శర్మ . నేహా శర్మ చల్లటి వాతావరణంలో రెడ్ స్విమ్ షూట్‌లో హాట్ హాట్ లుక్‌లో మెస్మరైజ్ చేస్తూ.. చల్ల చల్లని ఐస్‌లోకి దిగి ఐస్ బకెట్ ఛాలెంజ్‌లో పాల్గొన్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. నేహా శర్మ ఈ ఏడాది ఏనీణతితీజీ ాజీతీజీ ఖీజీ ఖీజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా కొత్త సినిమా అప్‌డేట్ రావాల్సి ఉంది.

